

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 149 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 6 అక్టోబర్ 2025 | వెల : 4/-




### ఇకపై వాహనదారులు అప్రమత్తంగా ఉండాల్సిందే

- వాహనదారులకు షాకిచ్చిన కేంద్రం
- ట్రాఫిక్ రూల్స్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఇకపై తగిన మూల్యం చెల్లించక తప్పదు.
- చలాన్ల చెల్లింపు విషయంలో కేంద్రం కీలక సవరణలు ప్రతిపా
- 45 రోజుల్లోగా చలాన్లు కట్టాలి.. వాహనాలపై ఐదుకు మించి చలాన్లు ఉంటే ఏకంగా లైసెన్స్ సైతం రద్దు కావచ్చు.



### కొండచరియలు విరిగిపడి 14 మంది దుర్మరణం

- శిథిలాల కింద మరింత మంది..
- మిరిక్- కుర్సియాంగ్ పర్యాటక ప్రదేశాలను కలిపే దుడియా ఐరన్ వంతెన కూలిపోయింది.
- జాతీయ రహదారి 110 వెంబడి కొండచరియలు విరిగిపడ్డాయి.
- ఉత్తర బెంగాల్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జనజీవనం అతలాకుతలం


# కోర్టుల వైపు అందరి చూపు

- 6, 8 తేదీల్లో సుప్రీం, హైకోర్టుల్లో బీసీ రిజర్వేషన్, చట్ట సవరణపై విచారణ
- కోర్టు తీర్పుల ఆధారంగా వెంటనే స్పందించేందుకు సిద్ధమైన ప్రభుత్వం
- ప్రతికూల తీర్పులు వస్తే పాత రిజర్వేషన్ల ప్రకారం వారం ఆలస్యంగా ఎన్నికలు
- కొత్తగా షెడ్యూల్ విడుదల చేసి ఎన్నికల నిర్వహణకు పీఆర్ శాఖ ప్రణాళిక
- బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ నిర్ణయం తీసుకొనే వరకు వేచిచూసే మరో ప్లాన్



హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో న్యాయపరమైన చిక్కులు ఎదురైతే.. అందుకు అనుగుణంగా వ్యూహాన్ని మార్చుకుని 'ప్లాన్ బీ'ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైనట్టు సమాచారం. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన, మొత్తంగా 50 శాతం పరిమితికి మించి రిజర్వేషన్ల అమలుపై న్యాయ స్థానాల్లో ప్రతికూల తీర్పులు వస్తే.. ఏం చేయాలనే దానిపై పంచాయ తీరాజ్ శాఖ ప్రణాళికను సిద్ధం చేసినట్టు తెలిసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లు ఈ నెల 6న సుప్రీంకోర్టులో, 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో - మిగతా3లో



### తెలంగాణ ఈ దేశంలో భాగం కాదా?

- బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీసిన హరీశ్‌రావు
- 2027లో జరగబోయే గోదావరి పుష్కరాలకు ఏపీకి రూ.100 కోట్లను మోదీ ప్రభుత్వం నిధులు మంజూరు చేశారు
- గోదావరి ఎక్కువ భాగం ప్రవహించే తెలంగాణకు మాత్రం ఇచ్చింది గుండు సున్నా
- తెలంగాణ భారతదేశంలో లేదా? తెలంగాణకు ఎందుకు నిధులు ఇవ్వట్లే
- 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు
- అందులో ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి నిదులు ఇవ్వమని ఒక్కరికి కూడా నోరు తెరిచి అడిగే దమ్ము లేదని ఎద్దేవా

హైదరాబాద్

సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్ అంటూ బీజేపీ కేంద్రం బక్వాస్ మాటలు మాట్లాడుతుందని హరీశ్‌రావు విమర్శించారు. 2027లో జరగబోయే గోదావరి పుష్కరాలకు ఏపీకి రూ.100 కోట్లను మోదీ - మిగతా3లో

### నవంబర్ 22లోగా బీహార్ ఎన్నికలు

- బ్యాలెట్‌లో అభ్యర్థుల కలర్ ఫొటోలు.. కలర్ ఫొటోలు పెట్టడం ఇదే తొలిసారి
- బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రెండు రోజులపాటు పర్యటించి, సమీక్షించిన ఎన్నికల సంఘం..
- పుట్టిన తేదీ, పౌరసత్వానికి ఆధార్ ధ్రువీకరణ కాదని మరోసారి స్పష్టం
- చట్టానికి లోబడే ఆధార్‌ను ఉపయోగిస్తున్నాం



### యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి




- ఇది అతిపెద్ద ముప్పు అని.. ఇది వారి ప్రతిభను నాశనం చేస్తోంది
- డ్రగ్స్‌తో యువత ఉజ్వల భవిష్యత్తే నాశనం అవుతోంది
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి
- ప్రతి యువకుడు తానూ మాత్రమే కాకుండా, తన చుట్టూ ఉన్న వారిని కూడా ఈ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు ప్రయత్నించాలి

# పల్లె నుంచి పట్నం బాట

- ముగిసిన దసరా సెలవులు
- రద్దీగా మారిన విజయవాడ – హైదరాబాద్ హైవే!!
- హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ
- ఒకదాని వెంట ఒకటి బారులు తీరిన ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు



హైదరాబాద్

బతుకమ్మ, దసరా పండుగలు ముగియడంతో సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు తిరిగి హైదరాబాద్?కు చేరుకుంటున్నారు. సెలవులు ముగియడంతో విజయవాడ –హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహన రద్దీ నెలకొంది. పల్లెల నుంచి నగరాల వైపు ప్రజలు తిరిగి వెళ్లడం ప్రారంభించడంతో రద్దీ ఏర్పడింది. కార్లు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు పెద్ద సంఖ్యలో రోడ్డుపైకి రావడంతో చిట్యాల, చౌటుప్పల్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు బారులు తీరాయి. ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ట్రాఫిక్? సమస్య తలెత్తకుండా ట్రాఫిక్? పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోండి : రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఏపీ, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి హైదరాబాద్?కు వస్తుండటంతో ఇవాళ, రేపు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సేవలు అందిస్తుంది. బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు తిరిగి హైదరాబాద్ చేరే క్రమంలో వారికి ఎలాంటి - మిగతా3లో

### బీఆర్ఎస్ దోచుకుంటే.. మిగిలింది కాంగ్రెస్ దోచుకుంటోంది



- రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలి
- వర్షాలతో పంట నష్టం వాటిల్లితే రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వెయ్యలేదు
- రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది
- ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది

సంగారెడ్డి

జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ నేతృత్వంలో ఆందోల్ మండలం సంగుపేట వద్ద ఓ ఫంక్షన్ హాల్లో అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేత చంటి ప్రభుతోపాటు చంటి దేవిక బీజేపీలో - మిగతా3లో




### ఎయిర్ ఇండియా విమానానికి తప్పిన ముప్పు

- అత్యవసర పవర్ యూనిట్ 'ర్యామ్ ఎయిర్ టర్బైన్' (ఆర్ఏటీ) ఊహించని రీతిలో తెరుచుకుంది
- పైలట్లు అప్రమత్తమై ఎంతో చాకచక్యంతో విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా చర్యలు తీసుకున్నారు
- ల్యాండింగ్‌కు ఉపక్రమిస్తున్న తరుణంలో విమానంలో సాంకేతిక సమస్య

# కొండచరియలు విరిగిపడి 14 మంది దుర్మరణం

**డార్జిలింగ్:** పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి 14 మంది ప్రాణాలు కోల్పోయారు. శిథిలాల కింద చాలామంది చిక్కుకున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మిరిక్–కుర్సియాంగ్ పర్యాటక ప్రదేశాలను కలిపే దుడియా ఐరన్ వంతెన కూలిపోయింది. కుర్సియాంగ్ సమీపంలోని జాతీయ రహదారి 110 వెంబడి కొండచరియలు విరిగిపడ్డాయి. ఉత్తర బెంగాల్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జనజీవనం అతలాకుతలమయ్యింది. డార్జిలింగ్‌లోని మిరిక్, సుఖియా పోఖారిలలో కొండచరియలు విరిగిపడి 14 మంది మరణించారు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కొండచరియలు విరిగిపడటంతో పశ్చిమ బెంగాల్ - సిక్కిం మధ్య రోడ్డు సంబంధాలు తెగిపోయాయి. డార్జిలింగ్– సిలిగురి మధ్య ప్రధాన రహదారి మూసుకుపోయింది. భారీ వర్షపాతం జల్పైగురి, సిలిగురి, కూచ్‌బెహార్‌లను ప్రభావితం చేసింది. అనేక ప్రాంతాలు నీటమునిగాయి. చిత్రే, సెల్ఫీ దారా తదితర ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటంతో జాతీయ రహదారి–10లో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. సోమవారం ఉదయం వరకు పశ్చిమ బెంగాల్‌లోని ఉప–హిమాలయ జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని భారత వాతావరణ శాఖ తెలిపింది. డార్జిలింగ్, కాలింపాంగ్, కూచ్ బెహార్, జల్పైగురి, అలీపుర్దువార్ జిల్లాలలో ఆదివారం అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ



అంచనా వేయడంతో ఈ ప్రాంతంలో అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఉత్తర బెంగాల్‌లోని పొరుగు జిల్లా అలీపుర్దువార్‌లో సోమవారం ఉదయం వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తన బులెటిన్‌లో పేర్కొంది. పశ్చిమ జార?ండ్, దక్షిణ బీహార్, ఆగ్నేయ ఉత్తరప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్‌ల మీదుగా ఆవరించిన అల్పపీడనం ఉత్తర–ఈశాన్య దిశగా బీహార్ వైపు కదిలి, క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. దక్షిణ బెంగాల్‌లోని పలు ప్రాంతాల్లో ప్రస్తుతం ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ముర్షిదాబాద్, బిర్భూమ్, నదియా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత 24 గంటల్లో పశ్చిమ బెంగాల్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయని, బంకురాలో అత్యధికంగా 65.8 మి.మీ. వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది.

# నవంబర్ 22లోగా బీహార్ ఎన్నికలు

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం అన్ని విధాలుగా సిద్ధమైంది. నవంబర్ 22 లోగా అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తామని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొంది. ఈవీఎంలలో పొందుపరిచే బ్యాలెట్ పేపర్లలో అభ్యర్థుల కలర్ ఫొటోలను పెట్టనున్నామని, కలర్ ఫొటోలు పెట్టడం ఇదే తొలిసారి అని ఈసీఐ తెలిపింది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రెండు రోజులపాటు పర్యటించి, సమీక్షించిన ఎన్నికల సంఘం.. వాటికి సంబంధించిన వివరాలను పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించింది. ఈ సందర్భంగా పుట్టిన తేదీ, పౌరసత్వానికి ఆధార్ ధ్రువీకరణ కాదని మరోసారి స్పష్టంచేసింది. చట్టానికి లోబడే ఆధార్‌ను ఉపయోగిస్తున్నామని ఈసీ తెలిపింది. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేశామని, గరిష్ఠంగా 1200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఉండనుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఇప్పటికే బూత్ స్థాయి అధికారులకు



శిక్షణ పూర్తిచేశామన్న ఈసీ.. ఎన్ని దశల్లో పోలింగ్ నిర్వహించాలనే దానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పింది. ఈవీఎంలలో పొందుపరిచే బ్యాలెట్ పేపర్లలో అభ్యర్థుల కలర్ ఫొటోలను ఉంచనున్నామని వెల్లడించింది. తద్వారా అభ్యర్థులను ఓటర్లు తేలికగా గుర్తుపట్టేందుకు వీలుంటుందని ఈసీ తెలిపింది. సీరియల్ నంబర్ కూడా పెద్దగా కనిపించేలా ఏర్పాట్లు చేస్తున్నామని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చెప్పారు. ఎస్ఐఆర్ ద్వారా అనర్హులను జాబితా నుంచి తొలగించామని, దీన్ని బీహార్ ఓటర్లు కూడా స్వాగతించారని పేర్కొంది. వీటిపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలిపేందుకు రాజకీయ పార్టీలకు ఇంకా అవకాశం ఉందన్నారు. కాగా 243 స్థానాలు కలిగిన బీహార్ అసెంబ్లీకి గడువు 2025 నవంబర్ 22తో ముగియనుంది. ఆ గడువులోగా కొత్త ప్రభుత్వం కొలువుదీరాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించిన ఈసీ.. గడువులోగా ఎన్నికలు పూర్తిచేస్తామని చెప్పింది. ఒకటి రెండు దశల్లోనే వీటిని పూర్తిచేయాలనే అభ్యర్థనలు వచ్చాయని, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. 2020లో మూడు విడతల్లో పోలింగ్ జరుగగా.. అంతకుముందు ఐదు విడతల్లో పోలింగ్ నిర్వహించారు. బీహార్‌లో 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ఈసీ వెల్లడించింది.

# ఇకపై వాహనదారులు అప్రమత్తంగా ఉండాల్సిందే

**హైదరాబాద్:** ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేసే వాహనదారులకు హెచ్చరిక. ట్రాఫిక్ రూల్స్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఇకపై తగిన మూల్యం చెల్లించక తప్పదు. చలాన్ల చెల్లింపు విషయంలో కేంద్రం కీలక సవరణలను ప్రతిపాదించింది. దీని ప్రకారం.. 45 రోజుల్లోగా చలాన్లు కట్టాలి.. వాహనాలపై ఐదుకు మించి చలాన్లు ఉంటే ఏకంగా లైసెన్స్ సైతం రద్దు కావచ్చు. ఇకపై వాహనదారులు అప్రమత్తంగా ఉండాల్సిందే. వివరాల ప్రకారం.. సెంట్రల్ మోటారు వెహికిల్స్ రూల్స్–1989లో కేంద్ర రవాణాశాఖ ఈ కీలక సవరణలను ప్రతిపాదించింది. ఈ క్రమంలో చలాన్లపై చర్యల విషయమై కొత్తగా పలు కఠిన నిబంధనల్ని కేంద్ర రవాణాశాఖ తీసుకొచ్చింది. ఈ మేరకు డ్రాఫ్ట్ రూల్స్ నోటిఫికేషన్‌ను తాజాగా విడుదల చేసింది. చలాన్ల జారీ, చెల్లింపు, అప్పీల్ చేయడం వంటి అంశాలను డిజిటల్ మానిటరింగ్, ఆటోమేషన్ ఆధారంగా వేగవంతం చేయాలని తెలిపింది. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనదారుకు సంబంధిత అధికారులు మూడురోజుల్లోగా ఎలక్ట్రానిక్ రూపంలో నోటీసు జారీ చేయాలని, ఫిజికల్ రూపంలో 15 రోజుల్లోగా నోటీసు పంపాలని స్పష్టం చేసింది.






### కొత్త రూల్స్ ప్రకారం..

ఎంవీ(మోటారు వెహికిల్) యాక్టు ప్రకారం.. ఒక వాహనంపై ఐదు, అంతకంటే ఎక్కువ చలాన్లు ఉంటే.. డ్రైవింగ్ లైసెన్సును సంబంధిత అథార్టీ సస్పెండ్ చేసే అధికారం ఉంది.

అంతేకాకుండా లైసెన్స్ విషయంలో ఇప్పటికే ఉన్న నిబంధనలు కూడా అలాగే కొనసాగుతాయి.

కొత్త నిబంధనల ప్రకారం.. చలాన్ చెల్లింపు గడువును 45 రోజుల్లో కట్టాల్సిందే. ప్రస్తుతం 90 రోజుల్లోగా చలాన్ చెల్లించాలి.

చలాన్ కట్టకపోతే వాహనాన్ని స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు ఉంటుంది.

ఒకవేళ చలాన్ల చెల్లింపు సకాలంలో జరగకపోతే.. సదరు వాహనంపై రవాణాశాఖ ఎలాంటి లావాదేవీలను అనుమతించదు.

ఈ కారణంగా వాహనం అమ్మకం, కొనుగోలు వంటి జరగలేవు. లైసెన్సులో చిరునామా, పేరు మార్పుతోపాటు రెన్యువల్ కూడా కుదరదు.

ప్రస్తుతం చలాన్లు వాహన యజమాని పేరుతో జారీ అవుతున్నాయి.

కొత్త రూల్ ప్రకారం.. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో యజమాని వాహనం నడపలేదని నిరూపిస్తే.. డ్రైవింగ్ చేసిన వ్యక్తి బాధ్యుడు అవుతారు.

### అభ్యంతరాల స్వీకరణ..

కేంద్ర రవాణా శాఖ ప్రతిపాదించిన ముసాయిదా నిబంధనలపై అభ్యంతరాలు, సూచనలు ఉంటే ఢిల్లీలో రహదారి రవాణా మంత్రిత్వశాఖలోని అదనపు కార్యదర్శికి పంపవచ్చని కేంద్రం తెలిపింది. comments-morth@gov.in కు ఈ–మెయిల్ కూడా చేయవచ్చని సూచించింది.

# ఎన్నికల బరిలో సనాతన అభ్యర్థులు: అవిముక్తేశ్వరానంద సరస్వతి

**పట్నా:** ఈ ఏడాది చివరిలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. ఇందుకోసం ఎలక్షన్ కమిషన్‌తో పాటు, వివిధ పార్టీలు సన్నాహాల్లో మునిగితేలుతున్నాయి. తాజాగా జ్యోతిష్య పీఠానికి చెందిన శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి సనాతనుల సత్తాను చాటేందుకు రాబోయే బీహార్ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. బీహార్‌లోని బెట్టియాలోని అన్ని నియోజకవర్గాల్లో సనాతన లక్ష్యాలకు కట్టుబడిన అభ్యర్థులను నిలబెట్టనున్నట్లు అవిముక్తేశ్వరానంద సరస్వతి ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో తనతో పాటు వారంతా చురుకుగా పాల్గొంటారని తెలిపారు. బీహార్ ఎన్నికల్లో సామాజిక సమస్యల పరిష్కార లక్ష్యం కలిగి, గో రక్షణతో పాటు సనాతన సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉన్న తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని శంకరాచార్య ఓటర్లను కోరారు. పట్నాలో జరిగిన పత్రికా సమావేశంలో మాట్లాడిన స్వామి అవిముక్తేశ్వరానంద.. గో రక్షణ కేవలం మత విశ్వాసానికి సంబంధించినది మాత్రమే కాదని, సమాజం,



సంస్కృతికి పునాది అని స్పష్టం చేశారు. గోవును 'జాతీయ మాత'గా ప్రకటించాలనే డిమాండ్‌తో తాను ఢిల్లీలోని జాతీయ పార్టీలను సంప్రదించానని, కానీ దీనిపై స్పష్టమైన స్పందన రాలేదని అన్నారు. బీహార్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ తర్వాత అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటిస్తామని అవిముక్తేశ్వరానంద సరస్వతి తెలిపారు. అయితే ఏదైనా పార్టీ అభ్యర్థి గో సంరక్షణకు కట్టుబడి ఉన్నట్లు చెబుతూ అఫిడవిట్ దాఖలు చేస్తే, ఆ నియోజకవర్గాల్లో, తాము తమ అభ్యర్థిని నిలబెట్టబోమని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్ జిల్లాలోని బ్రహ్మన్‌పూర్ గ్రామంలో 1969, ఆగస్టు 15న జన్మించిన ఉమాశంకర్ ఉపాధ్యాయ, వారణాసిలోని సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయంలో శాస్త్రి, ఆచార్య డిగ్రీలను పూర్తి చేశారు. 2003, ఏప్రిల్ 15న దండ్ సన్యాసం తీసుకున్నాక ఆయన స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతిగా మారారు. 2022,సెప్టెంబర్‌లో ఆయన జ్యోతిష్య పీఠానికి శంకరాచార్యగా నియమితులయ్యారు. ఆయన గో రక్షణ, సనాతన సంప్రదాయాల పునరుద్ధరణ తదితర అంశాలపై చాలాకాలంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 2008లో అవిముక్తేశ్వరానంద సరస్వతి 'గంగ'ను జాతీయ నదిగా ప్రకటించాలని నిరాహార దీక్ష చేపట్టారు. ఇప్పుడు రాబోయే బీహార్ ఎన్నికల్లో చురుకైన పాత్ర పోషించనున్నట్లు తెలిపారు.

## ఎయిర్ ఇండియా విమానానికి తప్పిన ముప్పు




**బర్మింగ్‌హామ్:** ఎయిర్ ఇండియా విమానానికి కొద్దిపాటిలో పెను ప్రమాదం తప్పిన ఉదంతం చోటుచేసుకుంది. భారత్‌లోని అమృత్‌సర్ నుంచి బ్రిటన్‌లోని బర్మింగ్‌హామ్‌కు బయలుదేరిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787–8 విమానంలో గాలిలో ఉన్న సమయంలో సాంకేతిక సమస్య తలెత్తింది. ల్యాండింగ్ కోసం విమానం కిందకు దిగుతున్న సమయంలో దానిలోని అత్యవసర పవర్ యూనిట్ 'ర్యామ్ ఎయిర్ టర్బైన్' (ఆర్‌ఏటీ) ఊహించని రీతిలో తెరుచుకుంది. అయితే, పైలట్లు అప్రమత్తమై ఎంతో చాకచక్యంతో విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఏఐ117 విమానంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. బర్మింగ్‌హామ్ విమానాశ్రయంలో ల్యాండింగ్‌కు ఉపక్రమిస్తున్న తరుణంలో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమై పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో విమానంలోని ప్రయాణికులుగానీ, సిబ్బంది ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. 'అమృత్‌సర్ నుంచి బర్మింగ్‌హామ్‌కు వెళుతున్న ఏఐ117 విమానం ల్యాండ్ అవుతున్న సమయంలో టర్బైన్ తెరుచుకున్నట్లు మా సిబ్బంది గుర్తించారు. అయితే ఆ సమయంలో విమానంలోని ఇతర వ్యవస్థలన్నీ సాధారణంగానే పనిచేస్తున్నాయి. మొత్తానికి విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది' అని పేర్కొంది. ల్యాండింగ్ అనంతరం విమానంలో నిపుణులతో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టినట్లు ఎయిర్ ఇండియా పేర్కొంది. ఈ అంతరాయం కారణంగా బర్మింగ్‌హామ్ నుంచి ఢిల్లీకి వెళ్లాల్సిన ఏఐ114 విమాన సర్వీసును రద్దు చేసినట్లు తెలిపింది. కాగా ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని పేర్కొంది. సంస్థకు ప్రయాణికుల భద్రతే ముఖ్యమని ఎయిర్ ఇండియా మరోమారు స్పష్టం చేసింది.

## కరూర్ తొక్కిసలాట.. ప్రచారరథం సీజ్.. డ్రైవర్‌పై కేసు నమోదు



కరూర్ తొక్కిసలాట ఘటనకు ముందు టీవీకే చీఫ్ నటుడు విజయ్ ప్రచారరథం ఇద్దరు యువకులను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆ ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వారు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆ ప్రచారరథాన్ని సీజ్ చేశారు. ఆ వాహనం నడిపిన డ్రైవర్‌ను విచారిస్తున్నారు. ఇటీవల తమిళనాడులోని కరూర్ జిల్లాలో విజయ్ నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఎందుకంటే ఈ ఘటనలో ఏకంగా 41 మంది మరణించారు. 80 మందికిపైగా గాయపడ్డారు. ఇదిలావుంటే ఈ ఘటనపై దర్యాప్తు కోసం ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలో పోలీసులు మరో కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశారు.

## కోళ్లు.. గొర్రెల వివరాలు అడగవద్దని చెప్పా..కులగణనపై డీకే



కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన కులగణన పూర్తి కావడానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉండడంతో.. అధికారులు సర్వేను మరింత వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కులగణనకు వెళ్లే అధికారులకు ముందే తాను పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రజలను వారికి ఎన్ని కోళ్లు, గొర్రెలు, మేకలున్నాయి? ఎంత బంగారం ఉందనే వ్యక్తిగత ప్రశ్నలు, వివరాలు అడగవద్దని సూచించానన్నారు. సర్వే చేస్తున్న సమయంలో ప్రజలు పంచుకోలేని వ్యక్తిగత ప్రశ్నలు అడిగవద్దని చెప్పినట్లు తెలిపారు. కానీ సర్వే నిర్వహించే అధికారులు స్వతంత్ర కమిషన్‌కు చెందిన వారు కాబట్టి..ఆ సమయానికి వారు ఏమి చేస్తున్నారో తెలియదన్నారు. రూ.420 కోట్ల అంచనా వ్యయంతో నిర్వహిస్తున్న ఈ సర్వేలో 60 ప్రశ్నల ప్రశ్నాపత్రం ఉందని..అందులో అడిగే అన్ని ప్రశ్నలకు ప్రజలు కచ్చితంగా సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం లేదని శివకుమార్ అన్నారు. సమాధానం చెప్పడం ఇష్టంలేకపోతే అధికారులు వారిని బలవంతం చేయకూడదని కోర్టు సైతం పేర్కొన్నట్లు తెలిపారు. సర్వేకు సంబంధించిన అభ్యంతరాలను, ఖర్చును ప్రస్తావిస్తూ, ఎవరు ఎన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసినా కులగణనను పూర్తి చేస్తామన్నారు.

### విమానంలో కో పైలట్‌గా భాజపా ఎంపీ!

2015లో కర్ణాటక వెనకబడినవర్గాల కమిషన్ జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన చేపట్టగా, ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తిస్థాయి నివేదిక తయారుచేసి గతేడాది సర్కారుకు సమర్పించిన విషయం తెలిసిందే. కులగణన, ఆర్థిక, సామాజిక సమీక్షపై రూపొందించిన ఈ నివేదికను కర్ణాటక సర్కారు గతంలోనే ఆమోదించింది. నిపుణులు రూపొందించిన ఈ నివేదికపై భిన్నాభిప్రాయాలు, పలు వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మరోసారి కులగణనను చేపట్టింది. సెప్టెంబరు 22న ప్రారంభమైన ఈ సర్వే అక్టోబర్ 7న ముగియనుంది.

సూర్య
సోమవారం 6 అక్టోబర్ 2025

# తెలంగాణ ఈ దేశంలో భాగం కాదా?

-మొదటిపేజీ తరువాయి



ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని తెలిపారు. గోదావరి ఎక్కువ భాగం ప్రవహించే తెలంగాణకు మాత్రం ఇచ్చింది గుండు సున్నా అని అన్నారు. తెలంగాణ భారతదేశంలో లేదా? తెలంగాణకు ఎందుకు నిధులు ఇవ్వట్లేలు అని ప్రశ్నించారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నారని.. అందులో ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి నిదులు ఇవ్వమని ఒక్కరికి కూడా నోరు తెరిచి అడిగే దమ్ము లేదని ఎద్దేవా చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు సమక్షంలో బీజేపీ నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ..ఉద్యమకారుడు తానాజీ బీజేపీకి వెళ్లి తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరినందుకు వారికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నానని అన్నారు. వారితోపాటు చేరిన 150 మంది మాజీ సర్పంచులు, ఎంపీటీసీలకు బీఆర్ఎస్ తరపున స్వాగతం పలుకుతున్నానని అన్నారు. రాష్ట్ర ప్రజలకు స్పష్టత వచ్చేసిందని.. మళ్లొచ్చే ప్రభుత్వం ఏదని ఎవరిని అడిగినా బీఆర్ఎస్ పక్కా అని అంటున్నారని తెలిపారు. రెండేళ్లు గడిచిపోయింది, ఉన్నది ఇంకా రెండేళ్లు. మనమందరం కలిసికట్టుగా పనిచేస్తే మళ్లీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎగిరేది బీఆర్ఎస్ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు.

బీజేపీ దేశం కోసం ధర్మం కోసం అంటూ డైలాగులు కొట్టిందని.. మోదీ ఏమో సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటారని హరీశ్‌రావు తెలిపారు. కానీ వాస్తవంగా జరిగింది ఏంటి అంటే సబ్కా వికాస్ కాదు ఓ పూర బక్వాస్ అని విమర్శించారు. బీజేపీ పేద ప్రజల, రైతుల పక్షాన ఉండదని అన్నారు. దళితుల పక్షాన ఉండదన్నారు. కేవలం నార్త్ ఇండియా వైపే ఉంటుందని తెలిపారు. తెలంగాణ దేశంలో భాగం కాదా? ఎందుకు తెలంగాణకు నిధులు ఇవ్వరు అని ప్రశ్నించారు. జాతీయ పార్టీలు తెలంగాణకు అన్ని విధాల అన్యాయాలే చేస్తాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. నిజాంబాద్ జిల్లా కందకుర్తి దగ్గర గోదావరి నది తెలంగాణలోకి ప్రవేశిస్తుందని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ గుండా ప్రవహించి ఆంధ్రాలో కలుస్తుందని తెలిపారు. 2027 గోదావరి పుష్కరాలకు ఇదే బీజేపీ ఆంధ్రాకు 100 కోట్లు ఇచ్చిందన్నారు. 8 ఎంపీలను గెలిపించిన తెలంగాణకు గుండు సున్నా ఇచ్చిందని తెలిపారు. తెలంగాణలో గోదావరి నది లేదా? ఎందుకు గోదావరి పుష్కరాలకు నిధులు ఇవ్వడం లేదని బీజేపీని ప్రశ్నించారు. ఏపీలో తెలుగుదేశం పార్టీ గెలిచింది కాబట్టి, ప్రాంతీయ పార్టీ కాబట్టి ఢిల్లీ మెడలు వంచిందని అన్నారు. అదే తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలిచి ఉంటే ఢిల్లీలో బీజేపీ మెడలు వంచి నిధులు తీసుకొని వచ్చేదని తెలిపారు. 157 మెడికల్ కాలేజీలను కేంద్రం ప్రకటిస్తే ఒక్క మెడికల్ కాలేజ్ తెలంగాణకు ఇవ్వలేదని ఆరోపించారు. పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో దేశానికే ధాన్యాగారంగా తెలంగాణ ఎదిగిందని గుర్తుచేశారు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చిండు.. రైతుబంధు పథకం తెచ్చిండు.. మిషన్ కాకతీయలో చెరువులు బాగు చేసిండు అని కేసీఆర్ తెలిపారు. ఈరోజు ప్రాజెక్టులు కట్టింది కేసీఆర్ అని పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు అన్ని పూర్తి చేసింది కేసీఆర్ అని.. పండించిన ప్రతి గింజను కొన్నది కేసీఆర్ అని తెలిపారు. 2014లో బీజేపీ ఢిల్లీలో వచ్చిందని తెలిపారు. గోధుమలకు వరికి మద్దతు ధర 2014లో 1400 ఉండే.. గోధుమల మద్దతు ధరను 169 రూపాయలు కేంద్రం మొన్న పెంచిందన్నారు. ఈరోజు గోధుమల మద్దతు ధర 2585 రూపాయలు అయ్యిందని అన్నారు. వడ్లకు 2369 రూపాయలు అని తెలిపారు. 216 రూపాయలు వడ్ల కంటే గోధుమలకు ఎక్కువ మద్దతు ధర ఇచ్చిందని పేర్కొన్నారు. వాళ్ల దగ్గర పండే గోధుమలకు ఎక్కువ మద్దతు ధర ఇచ్చి మన దగ్గర పండే వరికి మద్దతు ధర తగ్గించారని తెలిపారు. ఇప్పుడు ఎకరా మీద తెలంగాణ రైతు ఆరేడువేల రూపాయలు నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతులు ఇలా ఎన్ని కోట్ల రూపాయలు నష్టపోయి ఉంటారని చెప్పారు. ఇదేనా బీజేపీ చెప్పిన సబ్కా సాత్ సబ్కా వికాస్ అని ప్రశ్నించారు. 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు బీజేపీ అధిష్టానానికి ఎదురు మాట్లాడే దమ్ముందా అని నిలదీశారు. అదే బీఆర్ఎస్ ఉంటే మన హక్కుగా వచ్చే నిధులను తెలంగాణకు తెచ్చేవాళ్లని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు స్పెషల్ ప్యాకేజ్ ఇచ్చినప్పుడు తెలంగాణకు ఎందుకు ఇవ్వరని హరీశ్‌రావు ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా, మెడికల్ కాలేజీలు గుండు సున్నా, నవోదయ విద్యాలయాలు గుండు సున్న, చివరికి వడ్లకు మద్దతు ధర ఇయ్యమంటే మొండి చెయ్యి అని మండిపడ్డారు. బీజేపీకి ఓటేసినందుకు ఒక్కొక్క రైతు ఎకరానికి 7000 రూపాయలు నష్టపోతున్నారని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలంటే, పరిశ్రమలు పెట్టాలంటే నిధులు ఇయ్యరు. రైల్వే లైన్లకు నిధులు ఇవ్వరు. హైవే కోసం నిధులు ఇవ్వరని అన్నారు. ఐదేళ్ల నుంచి రీజినల్ రింగ్ రోడ్డుకి నిధులు ఇవ్వడం లేదన్నారు. ఈరోజు తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు. రేపు వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. రేపు తెలంగాణకు నిధులు రావాలంటే మన వాటా మనకు రావాలంటే మన ప్రాధాన్యత కోసం ఎంపీలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఓ

# కోర్టుల వైపు అందరి చూపు..

-మొదటిపేజీ తరువాయి

విచారణకు రానున్నాయి. పంచాయతీరాజ్ చట్ట సవరణ, బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు సంబంధించిన బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండగా.. ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ జీవోను కొట్టేయాలని గత నెల 27న ఓ వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి విదితమే. ఆ పిటిషన్‌పై ఈ నెల 8న హైకోర్టు విచారణ జరపనుంది. నాటి విచారణలో బిల్లు ఇంకా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండగా జీవో ఎలా జారీ చేస్తారని ప్రభుత్వాన్ని కోర్టు ప్రశ్నించింది. ఈ దశలో రిజర్వేషన్ల పెంపుదలను ఆమోదించలేమని, అదేవిధంగా ఎలాంటి నిలిపివేత ఆదేశాలు జారీ చేయలేమని తెలిపింది. ఒకవేళ స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ జారీచేసినా.. పిటిషన్లు ముందే దాఖలు చేసినందున మెరిట్ ఆధారంగా విచారణ చేస్తామని తెలిపింది. తాము ఇచ్చే తీర్పు మేరకే స్థానిక ఎన్నికలు జరుగుతాయని తేల్చి చెప్పింది. దీంతో 8న కోర్టు ఏం తేలుస్తుందన్నదానిపై ఆసక్తి నెలకొంది.

**పాత రిజర్వేషన్ల ప్రకారమూ సిద్ధమే...**

సుప్రీం, హైకోర్టుల్లో వ్యతిరేక తీర్పులు వస్తే పాత రిజర్వేషన్ల పద్ధతిలోనే (50 శాతానికి లోబడి) ఎన్నికలు నిర్వహించేందుకు కూడా పీఆర్ శాఖ సన్నాహాలు చేసుకుంటున్నట్టు చెబుతున్నారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్టీ, ఎస్సీల రిజర్వేషన్లను ఖరారు చేసినందున, వాటిని అలాగే ఉంచి గతంలో మాదిరిగా బీసీలకు 23 శాతం రిజర్వేషన్ల కల్పనకు మొగ్గుచూపే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. అసెంబ్లీ ఓటర్ల జాబితాల ఆధారంగా గ్రామపంచాయతీల్లోని వార్డులవారీగా ఫొటోలతో కూడిన ఓటర్ జాబితాలు ఇప్పటికే సిద్ధమయ్యాయి. కోర్టుల తీర్పు మేరకు ప్రభుత్వం మళ్లీ బీసీ కోటాపై తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా బీసీ, అన్ రిజర్వ్‌డ్ రిజర్వేషన్లను ఖరారు చేసి, వారంలోనే మరోసారి ఎన్నికల షెడ్యూల్ జారీ చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఇప్పటికే ఎస్ఈసీ జారీచేసిన ఎన్నికల షెడ్యూల్స్ మార్చి వారం రోజుల అంతరంతో నిర్వహించేలా మరోసారి షెడ్యూల్‌ను జారీచేసే అవకాశాలున్నాయనే చర్చ జరుగుతోంది. అవసరమైన మార్పులు చేశాక మండల, జిల్లా పరిషత్ ఎన్నికల తొలివిడత నోటిఫికేషన్ 9వ తేదీకి బదులు 16న జారీచేసి, ఎన్నికలను 23వ తేదీకి బదులు 30న నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇలా మిగతా నాలుగు విడతలకు కూడా వారం రోజుల అంతరంతో నోటిఫికేషన్, మిగతా దశల ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నట్టు తెలిసింది. ఇలా గతంలో ప్రకటించిన విధంగా నవంబర్ 11కు బదులు 18న ఎన్నికల ప్రక్రియను ముగించే అవకాశం ఉందని చెబుతున్నారు.

**మరో నెల వేచి చూస్తే ఎలా ఉంటుంది?**

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే పట్టుదలతో ఉన్న పక్షంలో అసెంబ్లీ ఆమోదం పొందిన బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకునే గడువు వరకు వేచి ఉండే అవకాశం లేకపోలేదని అధికారపార్టీ నేతలు చెబుతున్నారు. పెండింగ్ బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్‌లు మూడు నెలల్లోగా తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాలని, లేదంటే అవి ఆమోదం పొందినట్టు భావించాలని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. కాగా, మొదటి రెండు పర్యాయాలు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు, ఆర్డినెన్స్‌లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఆ తర్వాత స్థానిక ఎన్నికల్లో 50 శాతం పరిమితికి మించి రిజర్వేషన్ల అమలుపై (పీఆర్ చట్టానికి సవరణలతో) అసెంబ్లీ ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. మరో 25 రోజులైతే ఆ బిల్లును పంపి 90 రోజులు అవుతుంది. అందువల్ల దీనితోపాటు సుప్రీంకోర్టు, రాష్ట్రపతి నుంచి వచ్చే స్పందనల కోసం మరో నెల వేచి చూస్తే ఎలా ఉంటుందనే చర్చ కూడా అధికార వర్గాల్లో సాగుతోంది.

# పల్లె నుంచి పట్నం బాట

-మొదటిపేజీ తరువాయి

ఇబ్బందులు ఎదుర్కొకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. అందుకు తగిన ఏర్పాట్లను సైతం అధికారులు ఇప్పటికే చేశారు. ప్రత్యేకంగా కరీంనగర్, ఆదిలాబాద్, హనుమకొండ, నల్గొండ, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్?నగర్ వంటి జిల్లాల నుంచి హైదరాబాద్?కు పెద్ద ఎత్తున ప్రయాణికులు వస్తున్నారు. జుబ్లీ బస్టేండ్?తో పాటు ఎంజీబీఎస్ వద్ధ ప్రయాణికుల రద్దీ కనిపిస్తోంది. మరో వైపు రద్దీకి తగ్గట్లు ఆర్టీసీ తన నిర్ణయాలను తీసుకుంటోంది. ఇప్పుడు సెలవులు పూర్తైన తర్వాత తిరుగు ప్రయాణానికి ప్రయాణికులు సొంతూళ్ల నుంచి ఇప్పటికే బయలుదేరుతున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బస్సు సేవలను నిర్వహిస్తోంది.

హైవేపై బస్సుల మధ్య ఇరుక్కుని నుజ్జయిన కారు : నల్గొండ జిల్లా చిట్యాల వద్ద విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్?లోని కృష్ణా జిల్లా నందిగామకు చెందిన గుర్రె జోష్ కుమార్, పైల మురళితో పాటు హైదరాబాద్ కొండాపూర్‌కు చెందిన చల్లా శ్రీహర్ష సాఫ్ట్‌వేర్ జాబ్?లు చేస్తున్నారు. ఈ ముగ్గురూ ఆదివారం తెల్లవారుజామున కారులో నందిగామ నుంచి హైదరాబాద్ నగరానికి బయలుదేరారు. చిట్యాలకి చేరుకున్న టైంలో కల్వర్టు వద్ద ముందు వెళ్తున్న ప్రైవేట్ బస్సు అకస్మాత్తుగా ఆగింది. దాని వెనుకే వెళ్తున్న కారు కూడా ఆగింది. అదే టైంలో వెనుక నుంచి వచ్చిన మరో ప్రైవేట్? బస్సు కారును బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో 2 బస్సుల మధ్య కారు ఇరుక్కుని నుజ్జునుజ్జు అయింది. కారులో ఉన్న చల్లా శ్రీహర్ష తలకు బలమైన గాయం అయింది. జోష్ కుమార్‌కి స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను వైద్యం కోసం నార్కెట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం శ్రీహర్షను హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. మురళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# తుస్సుమన్న ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసీ: కేటీఆర్



**హైదరాబాద్:** సిటీ బస్సు చార్జీల పెంపుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జంటనగరాల్లో బస్ చార్జీల పెంపు నిర్ణయం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకేసారి ఏకంగా రూ.10 పెంచి పేద, మధ్య తరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని సీఎం నిర్ణయించారని ధ్వజమెత్తారు. చార్జీల పెంపుతో ప్రయాణికుడిపై నెలకు రూ.500 అదనపు భారం పడుతుందని చెంపారు. బడుగు జీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కనీస చార్జీపై 50 శాతం ధర పెంచడం అసమర్థ విధానాలకు నిదర్శనమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకున్నారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'సిటీ బస్సు చార్జీలను ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఒకేసారి 10 రూపాయలు పెంచి జంట నగరంలోని పేద మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్న రేవంత్ రెడ్డి నిర్ణయాలు దుర్మార్గమైనవి. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో అల్లాడుతున్న తరుణంలో.. ప్రతి ప్రయాణికుడిపై నెలకు 500 రూపాయల అదనపు భారం మోపితే బడుగుజీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలి. ఇప్పటికే విద్యార్థుల బస్ చార్జీలు, టీ–24 టిక్కెట్ చార్జీలను పెంచింది చాలదన్నట్టు.. ఇప్పుడు కనీస చార్జీపై కనికరం లేకుండా 50 శాతం టిక్కెట్టు ధరలను పెంచడం రేవంత్ అసమర్థ విధానాలకు నిదర్శనం. రాజధానివాసుల నడ్డివిరిచి ప్రతినిత్యం దాదాపు కోటి రూపాయల భారం మోపాలని చూస్తున్న ముఖ్యమంత్రి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకుంటున్నట్టు అర్థమవుతోంది. తుస్సుమన్న ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసిని గట్టెక్కించాల్సిందిపోయి, సామాన్య ప్రయాణికుల నడ్డి విరచాలని చూడటం క్షమించరానిది.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## బీఆర్ఎస్ దోచుకుంటే.. మిగిలింది కాంగ్రెస్ దోచుకుంటోంది


-మొదటిపేజీ తరువాయి

చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడారు.. రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని రామచందర్ రావు కోరారు. వర్షాలతో పంట నష్టం వాటిల్లితే రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వెయ్యలేదని ఆరోపించారు. రైతులను ఆదుకోలేదని విమర్శించారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అమలు కానీ హామీలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వంతోనే సాధ్యమైందని తెలిపారు. ప్రకృతి వనాలు, స్మశానవాటికలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని రామచందర్ రావు ఆరోపించారు. గత పది సంవత్సరాల్లో ఉన్నదంతా బీఆర్ఎస్ దోచుకుంటే మిగిలింది ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటుందని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలపై రాజకీయం చేస్తోందని ఫైర్ అయ్యారు. బీసీల సంక్షేమాన్ని చూడడం లేదని మండిపడ్డారు. బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించింది ప్రధాని నరేంద్ర మోదీ అని చెప్పుకొచ్చారు. బిల్లులు రాక బీఆర్ఎస్ హయాంలో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే తీరు కొనసాగుతోందని విమర్శించారు. ఏ హక్కుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ఓటు అడుగుతున్నారో ప్రజలకు చెప్పాలని బీజేపీ చీఫ్ రామచందర్ రావు ధ్వజమెత్తారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**హైదరాబాద్ :** యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద 'స్టాప్ సబ్స్ టెన్స్ అబ్యూస్' రన్ జరిగింది. ఈ రన్‌ని మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతోందని చెప్పుకొచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఇది అతిపెద్ద ముప్పు అని.. ఇది వారి ప్రతిభను నాశనం చేస్తోందని పేర్కొన్నారు. డ్రగ్స్ విద్యను దెబ్బతీస్తోందని వ్యాఖ్యానించారు. డ్రగ్స్‌తో యువత ఉజ్వల భవిష్యత్‌ని నాశనం అవుతోందని వివరించారు. ప్రతి యువకుడు తానూ మాత్రమే కాకుండా, తన చుట్టూ ఉన్న వారిని కూడా ఈ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ రన్‌లో అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ డీన్, డాక్టర్ కే. మనోహర్, సీఈఓ అపర్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ రన్‌లో నాలుగు వందల మందికి పైగా వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. అక్టోబర్ 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ వార్షిక వేడుకలు జరగనున్నాయని డాక్టర్ కే. మనోహర్ తెలిపారు. తెలంగాణలోని వివిధ మెడికల్ కాలేజీల విద్యార్థులు ఈ వేడుకలో పోటీ పడతారని చెప్పుకొచ్చారు. ఈ వేడుకలో వివిధ రకాల పోటీలు జరుగుతాయని డాక్టర్ కే. మనోహర్ వివరించారు. పలు విభాగాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారని వెల్లడించారు. ఈ ఉత్సవంలో ఇండోర్, అవుట్‌డోర్ క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, సాహిత్య పోటీలు, అకడమిక్ ఈవెంట్లు జరుగుతాయని తెలిపారు. క్రీడా విభాగంలో క్రికెట్, ఫుట్‌బాల్, చెస్ వంటి పోటీలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో నృత్యాలు, గానం, నాటకాలు, షార్ట్ ఫిల్మ్, మరెన్నో కళారూపాలు ఉంటాయని తెలిపారు. సాహిత్య విభాగంలో క్విజ్, కవితా రచన, సృజనాత్మక రచన వంటి పోటీలు ఉంటాయని వెల్లడించారు. అకడమిక్ విభాగంలో కేస్ స్టడీస్, పోస్టర్, పేపర్ ప్రెజెంటేషన్లు, మెడికల్ క్విజ్ నిర్వహిస్తామని తెలిపారు. ఇంటరాక్టివ్ వర్క్‌షాప్, వినోదభరిత కార్యక్రమాలు ఉంటాయని డాక్టర్ కే. మనోహర్ వెల్లడించారు.

## యాదగిరిగుట్ట ఆలయానికి పోటెత్తిన భక్తులు



**యాదగిరిగుట్ట:** దసరాకు సొంతూళ్లకు వెళ్లిన హైదరాబాద్ వాసులు తిరుగు ప్రయాణంలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు వస్తున్నారు. ఆదివారం యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దర్శనానికి భారీగా తరలివస్తున్న భక్తులు. దసరా సెలవులు నేటితో ముగుస్తుండటంతో ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. భక్తులు అధికంగా రావడంతో ధర్మ దర్శనానికి 3గంటలకు పైగా సమయం పడుతుంది , వీఐపీ దర్శనానికి గంట సమయం. (నిన్న) శనివారం స్వామివారిని 40వేలకు పైగా భక్తులు దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. వివిధ పూజలతో నిత్యాదాయం రూ.41,31,970 వచ్చినట్లు ఆలయాధికారులు వెల్లడించారు. నూతన తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

## 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్' అడ్మిషన్లు




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం గతేడాది ఒక వినూత్న విద్యా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రంగారెడ్డి జిల్లాలోని మంచిరేవుల గ్రేహౌండ్స్ క్యాంపస్‌లో 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్'ను ప్రారంభించింది. పని ఒత్తిడి కారణంగా విద్యపై దృష్టి పెట్టలేకపోతున్న పోలీసులు, యూనిఫాం సిబ్బంది పిల్లల విద్యాబుద్దుల అవసరాలను తీర్చడానికి ఈ సరికొత్త పాఠశాల నిర్మాణానికి సీఎం పూనుకున్నారు. ముఖ్యమంత్రి ఈ పాఠశాలకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేసి, పాఠశాలలో అడ్మిషన్ల ప్రారంభాన్ని ప్రకటించే వెబ్‌సైట్‌ను ప్రారంభించి శ్రీకారం చుట్టారు. ఈ స్కూల్ కలను సాకారం చేయడానికి అధికారుల బృందం రెండు నెలల పాటు పగలనక, రాత్రనకా పని చేసి గతేడాది కార్యరూపాన్ని తెచ్చాయి. పాఠశాల నిర్మాణానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ అనుమతులు, లీజు డీడ్‌లు, ఎంఓయులు, ప్రిన్సిపాల్, జనరల్ మేనేజర్, ఇంకా ఉపాధ్యాయుల నియామకం, ప్రాథమిక మౌలిక సదుపాయాల పనులు ఇక శరవేగంగా పూర్తి చేసి గతేడాది నుంచి అడ్మిషన్ల ప్రక్రియ షురూ చేశారు. ఈ పాఠశాలను ముఖ్యమంత్రి మార్చి 31, 2025న ప్రారంభించగా, మొదటి బ్యాచ్ విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకుంటున్నారు. ఇక, ఇప్పుడు వచ్చే విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. 25/9/25న జరిగిన %ృూజుూ% బోర్డు సమావేశంలో, రాబోయే విద్యా సంవత్సరం (2026–27) కోసం దసరా రోజు అక్టోబర్ 2 నుండి %ృూ% పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభించాలని నిర్ణయించారు.

## సంపాదకీయం

# చెల్లని చట్టాలు.. జవసత్వాలు లేని జీవోలు

'మా చేతుల్లో మోసపోవాలని ప్రజలు కోరుకుంటున్నరు. వాళ్లే కోరుకుంటున్నంక ఇంక మాదేముందీ? మోసపోయేవాళ్లు ఉన్నరు కాబట్టే మోసం చేస్తున్నం. నమ్మితేనే గదా మోసం చేయగలం' అని నయవంచక కాంగ్రెస్ సర్కారు నైజం గురించి గతంలో రేవంత్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు. బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో రేవంత్‌రెడ్డి చెప్పినట్టుగానే చేశారు. మోసం చేసి చూపించారు. కామారెడ్డి సాక్షిగా బీసీలను నమ్మించి, అసెంబ్లీ వేదికగా తడిగుడ్డతో గొంతు కోశారు. చెల్లుబాటు కాని చట్టాలు చేస్తూ, జవసత్వాలు లేని జీవోలు తీసుకొస్తూ, తన అనుచరులతోనే కోర్టులో కేసులు వేయిస్తూ బీసీ సోదరులకు రేవంత్‌రెడ్డి తీరని ద్రోహం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మేక వన్నె పులి వంటిది. నమ్మకద్రోహం, నయవంచనే ఆ పార్టీ నైజం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ మొదటినుంచీ ముంచాలనే చూస్తున్నది. నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరిస్తున్నట్టుగా వ్యవహరిస్తున్నది. నిమిషానికో మాట మాట్లాడుతూ, గంటకో విధానాన్ని ప్రకటిస్తూ, పూటకో ఆర్డినెన్స్ తెస్తూ, రోజుకో బిల్లు తీసుకొస్తూ, నెలకో జీవో విడుదల చేస్తూ ఉద్దేశపూర్వకంగానే నాటకాలాడుతున్నది. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఉద్దేశం లేకపోవడం, అసమర్థత, బీసీల పట్ల చిత్తశుద్ధి లోపించడమే అందుకు ప్రధాన కారణం. రిజర్వేషన్లు కల్పిస్తే బలహీనవర్గాలు బలపడుతాయన్న భయంతోనే కాంగ్రెస సర్కార్ మొదటినుంచీ డ్రామాలాడుతున్నది. ఈ డ్రామా వెనుక ఉన్న కపట నాటక సూత్రధారి రేవంత్‌రెడ్డేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్, కులగణన నుంచి మొదలుకొని ఇటీవల తీసుకొచ్చిన పంచాయతీరాజ్ చట్టంలోని రిజర్వేషన్ల సీలింగ్ ఎత్తివేత, తాజా జీవో వరకు అ న్నీ బీసీలను నమ్మించి విద్రోహం చేసే పన్నాగాలే తప్ప, రిజర్వేషన్లు కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు కావన్నది బలహీనవర్గాల సోదరులు అర్థం చేసుకోవాలి. 'చెల్లని రూపాయికి గీతలెక్కువ' అన్నట్టున్నది రేవంత్‌రెడ్డి సర్కారు తీరు. బీసీలను ఉద్ధరిస్తున్నట్టు ఎగిరెగిరి పడుతూ, ఊదరగొడుతూ నిత్యం ఏదో ఒక చట్టం, జీవో, ఆర్డినెన్స్ అంటూ హడావుడి చేస్తున్నది. స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఆ హామీని నిలబెట్టుకోవడానికి బదులుగా, ఎగ్గొట్టేందుకే కాంగ్రెస్ ఎక్కువగా కష్టపడుతున్నది. అందుకోసం మొదటినుంచీ తప్పులమీద తప్పులు చేస్తూ, బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుపడటంలో విజయవంతంగా సాగుతున్నది. అసలు బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామంటే రాష్ట్రంలో అడ్డుకునేదెవరు? అసెంబ్లీ సాక్షిగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సహా అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. తెస్తున్న బిల్లుకల్లా సమ్మతిస్తున్నాయి. వాస్తవానికి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశం కాంగ్రెస్ సర్కారుకే లేదు. నీ ముక్కు ఏదంటే, చుట్టూ తిప్పి చూపించినట్టు.. రిజర్వేషన్ల అంశాన్ని చుట్టూ తిప్పి తిప్పి పిప్పి చేస్తున్నది కాంగ్రెస్. రిజర్వేషన్లపై చట్టం, ఆర్డినెన్స్, మరో చట్టం, జీవో, పార్టీపరంగా రిజర్వేషన్లు అంటూ మరింత జఠిలం చేస్తున్నది. అసెంబ్లీ– గవర్నర్, గవర్నర్– రాష్ట్రపతి, హైదరాబాద్– ఢిల్లీకి తిప్పుతూ కాలహరణం చేస్తున్నది. మొదట రాజ్యాంగయుతంగా రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి బీసీ కులగణన చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడే తప్పులో కాలేసింది. డెడికేటెడ్ కమిషన్‌ను నియమించకుండానే, రెగ్యులర్ బీసీ కమిషన్‌కు ఆ బాధ్యతను అప్పగించి ఆదిలోనే తప్పటడుగు వేసింది. 2021లో వికాస్ కిషన్‌రావు గవాళి కేసులో జస్టిస్ ఖాన్విల్కర్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పు మార్గదర్శకాల ప్రకారం ముందుకెళ్తేనే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు చట్టబద్ధత లభిస్తుంది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించినట్టుగా ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసి, ట్రిపుల్ టెస్టు ద్వారా ప్రతీ గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని బీసీల సామాజిక, ఆర్థిక స్థితిగతులు, రాజకీయ వెనుకబాటును నిర్ధారించాలి. ఆ డేటా ప్రకారం బిల్లులు రూపొందించి, రాష్ట్రపతి ఆమోదంతో రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేరిస్తేనే, అది న్యాయస్థానాల ముందు నిలుస్తుంది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రక్రియను కావాలనే విస్మరించింది. డెడికేటెడ్ బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయకుండానే, రెగ్యులర్ కమిషన్ ఆధ్వర్యంలో కులగణన సర్వేకు అన్ని ఏర్పాట్లు చేసింది. హైకోర్టు మొట్టికాయలు వేయడంతో చివరి నిమిషంలో సర్వేకు రెండు రోజుల ముందుగా 2024 నవంబర్ 4న బూసాని నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్‌ను నియమించింది. ఈ నేపథ్యంలో ముందుగానే చేయాల్సిన జిల్లాల పర్యటనలు, అభిప్రాయ సేకరణలు బూసాని కమిషన్ కులగణన సర్వే జరుగుతున్న సమయంలో చేసింది. దాంతో సర్వేలో అన్నీ తప్పులు దొర్లాయి. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులే నివేదిక ప్రతులను తగులబెట్టడం అందుకు నిదర్శనం. ఈ తప్పులున్న సర్వే ఆధారంగానే బూసాని కమిషన్ 42 శాతం రిజర్వేషన్లకు సిఫారసు చేసింది. దాని ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వం రెండు బిల్లులను 2025, మార్చి 25న అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఆ బిల్లులను ఆమోదించి, రాష్ట్రపతికి పంపించకముందే ఢిల్లీ వెళ్లి జంతర్‌మంతర్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి హడావుడి చేశారు. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదం కోసం బిల్లులను పంపించారు. తప్పులతడకగా ఉన్న డేటాతో రూపొందించిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదించరని, కొత్తగా బీసీ రాగం ఎత్తుకున్న బీజేపీ అందుకు ఒప్పుకోదని తెలిసీ, మళ్లీ ఆర్డినెన్స్ డ్రామా చేశారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఏదో ఘనత సాధించినట్టుగా కాంగ్రెస్ మంత్రులు స్వీట్లు పంచుకున్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు అనుమతి లేకుండా ఆ ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఎలాగూ ఆమోదించరు. కాబట్టి, పార్టీపరంగా రిజర్వేషన్లు కల్పిస్తామని కొత్త పల్లవి అందుకున్నారు. బలహీనవర్గాలకు రాజ్యాధికారం ఇవ్వడం ఏ మాత్రం ఇష్టం లేని రేవంత్‌రెడ్డి మనసు అందుకూ అంగీకరించలేదు. అందుకే తాజాగా జీవో పేరిట మరో నాటకానికి తెరలేపారు. పంచాయతీరాజ్ చట్టం–2018 సవరణకు పూనుకున్నారు. ఇది మరో వంచన తప్పితే, రిజర్వేషన్లు ఇచ్చే ప్రయత్నం కానే కాదు. ప్రామాణికత లేకుండా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పరిమితిని 50 శాతం కంటే ఎక్కువకు పెంచితే,అప్పటివరకు ఉన్న రిజర్వేషన్లు కూడా బీసీలకు దక్కవని కోర్టులు చెప్తున్నాయి. గతంలో మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాల ఉదాహరణలు మన కండ్లముందే కనిపిస్తున్నాయి. రాజ్యాంగబద్ధత లేని రిజర్వేషన్లను కొట్టివేస్తూ, అప్పటివరకు ఆయా రాష్ట్రాల్లో ఓబీసీలకు దక్కుతున్న రిజర్వేషన్లను తొలగించి ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు గతంలో తీర్పుచెప్పింది. ప్రామాణికమైన సర్వే నివేదిక లేకుండా, రాష్ట్రపతి ఆమోదం లేకుండా, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చకుండా జీవో ఇస్తే, అది న్యాయస్థానాల ముందు చెల్లుబాటు కాదు. దీనివల్ల అసలుకే ఎసరు వస్తుంది. ఇప్పటివరకు బీసీలకు అమలవుతున్న రిజర్వేషన్లను కూడా దక్కకుండా చేయాలన్నదే కాంగ్రెస్ కుట్ర. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌పై అన్ని వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. విద్యార్థులు, యువత, రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ముఖ్యంగా యూరియా దక్కక అన్నదాతలు హస్తం ప్రభుత్వంపై కన్నెర్రజేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో స్థానిక ఎన్నికలకు వెళ్తే ప్రజలు కర్రుకాల్చి వాతపెడుతారని కాంగ్రెస్‌కు, ముఖ్యంగా రేవంత్‌రెడ్డికి తెలుసు. అందుకే, స్థానిక ఎన్నికలపై తాత్సారం చేసేందుకు రిజర్వేషన్ల అంశాన్ని చిక్కుల్లో పడేసి కాలయాపన చేస్తున్నారు. అందుకే, చెల్లుబాటు కానటువంటి చట్ట సవరణ చేశారు. కనీసం ఆ చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపేంత వరకూ ఆగకుండా జీవో తీసుకొచ్చారు. ఆ జీవోను తన అనుచరుల ద్వారా కోర్టు వివాదాల్లోకి లాగి ఎన్నికలను వాయిదా వేయించాలని చూస్తున్నారు. అందులో భాగంగానే రేవంత్‌రెడ్డి అనుచరుడు రెడ్డి జాగృతి అధ్యక్షుడితో కోర్టులో కేసు వేయించారు. అయినా పేదోళ్లు అయితే తన సామాజికవర్గం వారిని సైతం ఇంట్లోకి రానివ్వనని చెప్పిన రేవంత్‌రెడ్డి.. బీసీలను మాత్రం గ్రామపంచాయతీల గడప తొక్కనిస్తారా?

# ఆధునిక సాంకేతికతతో భారీ రిగ్గింగ్



కర్నాటక, మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలకు సంబంధించి వెలువడుతున్న ఆరోపణల తీరు చిత్రవిచిత్రంగా ఉంది. ఈ వ్యవహారం కర్నాటకలోని అలంద్ నియోజకవర్గంలో మొదలైంది. ఆన్‌లైన్‌లో ఫారం 7 ద్వారా ఓటర్ల తొలగింపును కోరుతూ 2022 డిసెంబర్‌లో 6018 అభ్యర్థనలు అందాయి. ఈ మొత్తం వ్యవహారం సందేహాస్పదంగా మారింది. ఎన్నికల సంఘం తనంతట తానుగా ఈ వాస్తవాలను వెల్లడించలేదు. మూడేండ్ల తర్వాత బట్టబయలైన ఈ వ్యవహారం గురించి పదే పదే ఆరోపణలు వస్తున్నా, ఆఖరుకు ఈ నెలలో మరోసారి సదరు ఆరోపణలను లేవనెత్తినా ఎన్నికల సంఘం తొలుత ఇవన్నీ నిరాధారమైనవని కొట్టి పడేసింది. ఆ తర్వాత కర్నాటక ఎన్నికల సంఘం ముఖ్యాధికారి ఇందులో 24 మాత్రమే వాస్తవమైనవి, మిగిలిన 5,994 దరఖాస్తులు మోసపూరితమైనవని ప్రకటించాక కేంద్ర ఎన్నికల సంఘానికి జరిగిన తప్పు ఒప్పుకోక తప్పింది కాదు. బ్లాక్ స్థాయి అధికారుల ప్రాథమిక విచారణానంతరం ఈ విషయమై ఎన్నికల అధికారి కల్బుర్గి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. కర్నాటకలోని అలంద్ శాసనసభ నియోజక వర్గంలో ఓటర్ల తొలగింపు, మహారాష్ట్రలోని రాజురా శాసనసభ నియోజకవర్గంలో ఓట్ల చేర్పు ఏ ఒక్క వ్యక్తో చేసిన పని కాదు. ఆటోమేటిక్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఏదైనా కంపెనీ గానీ, కాల్ సెంటర్ గానీ ఈ అవకతవకలకు పాల్పడి ఉండొచ్చని తెలుస్తున్నది. ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఎంపిక చేసిన కేంద్రాలలోని ఓటర్ల జాబితాలో సీరియల్ నంబర్ 1 నుండి తొలగింపునకుగానీ చేర్పుకు గానీ అభ్యర్థనలు నమోదు చేశారు. ఇదంతా పక్కా ప్రణాళిక ద్వారా చేసిన వ్యవహారమే అనడానికి బలమైన ఆధారాలున్నాయి. అలంద్‌లో ఇద్దరు దరఖాస్తుదారులు ఫారం 7 సమర్పిస్తూ ఓటర్ల జాబితా నుండి తమ పేర్లు తొలగించమని పెట్టుకున్న దరఖాస్తులను ఎన్నికల సంఘం తిరస్కరించింది. అంటే ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడిన వారు ఎవరైనా కానీ రాజకీయ ప్రయోజనాలతోనే ఇందుకు ఒడిగట్టారని స్పష్టం అవుతున్నది. ఓట్ల తొలగింపుకు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసిన దరఖాస్తులలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఫోన్ నంబర్లను పేర్కొన్నారు. ఇదంతా ఎంపిక చేసుకున్న పోలింగ్ కేంద్రాల లక్ష్యంగా మారుమూల ప్రాంతం నుండి నడిపించారని అర్థమవుతున్నది. ఈ అక్రమాలకు పాల్పడిన వారి కోసం కర్నాటక సిఐడి విచారణ చేపట్టింది. జనవరి 16న సిఐడి కర్నాటక ముఖ్య ఎన్నికల అధికారికి ఒక లేఖ రాస్తూ 'మా విచారణలో ఎన్నికల ప్రధానాధికారి ఈ దరఖాస్తులు నమోదు చేసిన ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐ.పి) లాగ్ వివరాలు ఇచ్చింది కానీ ఐ.పి గమ్యస్థానం వివరాలు గానీ, పోర్టు గమ్యస్థానం వివరాలు గానీ ఇవ్వలేదు. కాబట్టి ఆ వివరాలు అందించాల్సింది'గా కోరింది. ఓటర్ల జాబితాలో అక్రమాలకు ప్రయత్నించిన వారి ఉనికి, ఆవాస ప్రాంతం కనుక్కోవడానికి ఈ వివరాలు చాలా అవసరం. ఎన్నికల సంఘం ఈ వివరాలు అందచెయ్యని పక్షంలో అలంద్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడిన పెద్ద తలకాయ (అది వ్యక్తి కావచ్చు, సంస్థ కావచ్చు, ఏ కాల్ సెంటరో కావచ్చు) ఎవరనేది బట్టబయలు చెయ్యలేరు. కర్నాటక సిఐడి 18 నెలలలో 18 అభ్యర్థనలు పంపినా ఎన్నికల సంఘం ఇప్పటి వరకు ఆ వివరాలు ఇవ్వలేదు. తొలుత కేవలం ఆరోపణలనుకున్నవి అక్రమాలేనని స్పష్టం అవుతున్నది. ఇదంతా ఒక పథకం ప్రకారం చేపట్టిన చర్యే అని కూడా స్పష్టం అవుతున్నది. కర్నాటక ఎన్నికల సంఘం ప్రధానాధికారి వివరణను అనుసరించి అలంద్‌లోని 10 పోలింగ్ కేంద్రాలలో ఓట్ల తొలగింపుకు పెట్టుకున్న దరఖాస్తులలో 5,994 ఫోర్జరీవే అని తెలియ వస్తుంది. ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి ఈ మోసాన్ని గురించి బ్లాక్ స్థాయి అధికారులను హెచ్చరించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయించారు. ఈ మొత్తం వ్యవహారం అనేక ప్రశ్నలను రేకెత్తిస్తున్నది: ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ ద్వారా ఫారం 7 సమర్పించి ఓటు తొలగించమని వచ్చే అభ్యర్థనలను బ్లాక్ స్థాయి అధికారులు పర్యవేక్షించే ప్రక్రియ ఎలాంటి లోటుపాట్లు లేకుండా జరుగుతుందా లేదా? మన దేశ ప్రజాస్వామ్యాన్ని ఇంత పచ్చిగా నీరుగార్చేందుకు ప్రయత్నించడం ద్వారా ఎవరికి లబ్ధి చేకూరనున్నది? ఓటర్ల జాబితాలో అవకతవకలు చేయడానికిగాను వ్యక్తులు, కంపెనీలు ఆటోమాటిక్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నాయా? అవకతవకలు జరిగాయనేందుకు ప్రాథమికంగా విశ్వసనీయమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ కేంద్ర ఎన్నికల సంఘం మొదటి నుండీ ఈ ఆరోపణలను ఎందుకు తోసిపుచ్చుతూ వచ్చింది? ఇది దేశవ్యాప్తంగా జరుగుతున్నదా? ఓటర్ల జాబితాలో అక్రమాల గురించి ఒకటకటిగా అనేక ఆరోపణలు వెలువడుతున్న నేపథ్యంలో వీటిని అరికట్టే సామర్థ్యాన్ని సంతరించుకోవాలనే ఆలోచన ఎన్నికల సంఘానికి ఉన్నట్లా? లేనట్లా? ఎన్నికల్లో సమన్యాయం దక్కడం లేదన్న ఆందోళన నానాటికీ పెరుగుతున్న నేపథ్యంలో పౌరులను విశ్వాసంలోకి తీసుకుని ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘానికి ఉన్నదా? లేదా? అత్యున్నత స్థాయి జుడిషియల్ కమిషన్‌ను నియమించడం ద్వారా స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించడం కానీ, అన్ని రాజకీయపక్షాల ప్రతినిధులు, ఎన్నికల రంగ నిపుణులతో కూడిన కమిటీతో పారదర్శకంగా విచారణ జరిపించడానికి కాని ఎన్నికల సంఘం సిద్ధపడాలి. స్వయం ప్రతిపత్తిగల సంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం విశ్వసనీయత నేలబారుకు చేరింది. మన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి రాజ్యాంగంలోని 324, 326 అధికరణాల స్ఫూర్తితో సమ్మిళిత, సార్వజనీన ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.


# పండుగలతో పబ్బం గడుపుతున్న ప్రభుత్వాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాదాపు ప్రజలందరినీ పండుగలు పేరుతో మతం మత్తులో ముంచితేలిస్తున్నాయి. సహజంగా దేశంలో ప్రజలకు దైవభక్తి ఎక్కువ. దీనిని ఆసరాగా చేసుకుని భారత రాజ్యాంగం ప్రకారం ప్రమాణం చేసిన పాలకులు, ఆ ప్రమాణాలను, రాజ్యాంగ లక్ష్యాలను పక్కన బెట్టి, సెక్యులర్ అనే భావన పాటించకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక మత క్రతువుల్లో పాల్గొంటూ, ప్రజలను కూడా వీటిలో భాగస్వామ్యం చేయడం జరుగుతున్నది. దీంతో దేశం లో తాండవిస్తున్న నిరుద్యోగం, అధిక ధరలు, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, మానవ అభివృద్ధి వంటి అంశాలు పక్కదోవపట్టిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు. ప్రజలు కూడా ఇటువంటి అంశాలను సీరియస్‌గా ఆలోచించకుండా పండుగలు జరుపుకుంటూ కాలం వెల్లబుచ్చుతున్నారు. ఈ మతమైకంలో వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోకలేకపోవడం బాధాకరం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా, నేటికీ మన అక్షరాస్యత 74% శాతంగా ఉంది. ఇది కూడా కేవలం సంతకాలు చేసిన వారిని కలుపుకుంటే... లేదంటే అరవై శాతంలోపే... దీని వల్ల ప్రజల్లో చైతన్యం, అవగాహన లేకపోవడం వల్ల అసలు సమస్యలు, దేశంలో తాండవిస్తున్న నిరుద్యోగం, అధిక ధరలు వంటి అంశాలు అర్థం చేసుకోలేకపోవడంతో పాలకులుచెప్పే మాటల గారడీలో పడిపోతున్నారు. అందుచేతనే వారి జీవితాలు అన్ని రకాలుగా అంతంత మాత్రంగానే ఉన్నాయి.. నేటికీ దాదాపు సగం జనాభా ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ పథకం, సంక్షేమ పథకాలు, ఉచిత పథకాల మీదే ఆధారపడి జీవిస్తున్నారు. – నాగపూర్‌ను ముంచెత్తిన బౌద్ధ సంద్రం ప్రపంచంలో ఎక్కడా లేని వివిధ రకాల పండుగలు దేశంలో ఉన్నాయి. పూర్వం కాలంలో మామూలుగా పండుగ కార్యక్రమాలు జరుపుకుని, వారి దైనందిన జీవితంలో మునిగిపోయే వారు. కానీ నేడు పండుగలను 'పెద్ద పెద్ద ఈవెంట్స్' లాగా ప్రభుత్వాలే జరపటం ఆశ్చర్యం వేస్తుంది. పుష్కరాలు అని, పౌర్ణమి అని, ఉత్సవాలు అని భారీ ఎత్తున, రోజులు తరబడి చేయడం జరుగుతుంది. కొద్ది మొత్తంలో ప్రభుత్వాలు ఖర్చు చేసి, భారీ ఎత్తున ప్రజల నుంచి ఆదాయం సమకూర్చుకోవడం జరుగుతుంది. అనగా భక్తిని 'వ్యాపారం' గా మార్చివేసారు. ప్రజలు నుంచి కొన్ని కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. కొనుగోలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ కొనుగోలు దేవస్థానాలు, ట్రస్టులు, ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు భారీగా ఆర్థికంగా బలపడుతున్న పరిస్థితి. నేటి ప్రభుత్వాలు ప్రజలకు కావలసిన విద్య, వైద్యం, కనీస అవసరాలు తీర్చడం మానేసి, ప్రజలను మభ్యపెట్టే మత క్రతువుల్లో పాల్గొనేటట్లు ప్రోత్సాహిస్తున్నాయి. అసలు ఈ ఆధునిక కాలంలో ప్రపంచ



దేశాలతో పోలిస్తే వివిధ రంగాల్లో అనగా అక్షరాస్యత, ఆరోగ్యం, ఉద్యోగ, ఉపాధి విషయంలో, సంతోష సూచిలో, మానవ అభివృద్ధి సూచికల్లో మనం ఎక్కడ ఉన్నాం అని ప్రశ్నించుకుని ప్రభుత్వాలు పనిచేయాలి. కొంతమంది చేతిలోనే దేశసంపద కేంద్రీకృతమై, కొద్దిమంది బిలియనీర్ల సంపద పెరుగుదలచూసి దేశం త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుంది అని మురిసి పోవడం చాలా హాస్యాస్పదంగా ఉంది. ఎందుచేతనంటే దాదాపు సగం జనాభా ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత, సంక్షేమ పథకాలతోనే జీవితాలు గడుపుతున్నారు. ఫిన్లాండ్, స్వీడన్, నార్వే వంటి దేశాలను దృష్టిలో ఉంచుకుని మన దేశాన్ని నడిపించాలి. వలసలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి. అవినీతిని నిర్మూలించాలి. దక్షిణ కొరియా, జపాన్, చైనా, క్యూబా వంటి దేశాలు ఉత్పత్తి రంగంలో ఎలా అభివృద్ధి చెందుతున్నయో చూసి దేశంలో అమలు చేయాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీటవేయాలి. శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలి. 'ఆత్మనిర్భర్ భారత్, మేక్‌ఇన్ ఇండియా' అనే కార్యక్రమాలు మొదలు పెట్టి దాదాపు దశాబ్దం కాలం గడిచినా ఏ మేరకు ఆ లక్ష్యం చేరేమో ఈ ప్రభుత్వాలు పునఃసమీక్ష చేసారా! ఇటువంటి అంశాలపై దృష్టి సారించడం మానివేసి, కేవలం మత క్రతువులకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తే ఎలా! ఎప్పటికి మన దేశం 'వికసిత భారత్' అవుతుంది...!? ప్రపంచ దేశాలు అన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దూసుకుపోతుంటే మన విద్యాలయాల్లో తిరిగి వాస్తు, జ్యోతిష్యం, మతపరమైన అంశాలు వంటివి ప్రవేశపెడుతుంటే, ఇక మన విద్యార్థులు అంతర్జాతీయ విద్యార్థిగా ఎలా మారతాడో ప్రభుత్వాలు చెప్పాలి. ఇకనైనా ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలు విడనాడాలి. ప్రజల తలసరి ఆదాయం పెరగడానికి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి తగు చర్యలు తీసుకోవాలి. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు స్వస్తి పలకాలి. ప్రభుత్వాలు ఇకనైనా పటిష్ట చర్యలు తీసుకోవాలి. అప్పుడు మాత్రమే నిజమైన వికసిత భారత్‌గా ఉంటుంది.

# ఘనంగా హైదరాబాద్,బెల్లంపల్లిలో కాకా గడ్డం వెంకటస్వామి 69వ జయంతి వేడుకలు





**బెల్లంపల్లి,అక్టోబర్05(సూర్యరేఖ )** మాజీ మంత్రి కాకా గడ్డం వెంకటస్వామి 69వ జయంతి ఉత్సవాలు హైదరాబాద్‌తో పాటు బెల్లంపల్లిలో ఘనంగా నిర్వహించారు.హైదరాబాద్‌లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ కాకా వెంకటస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కాకా వెంకటస్వామి ప్రజల కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన నాయకుడని, ఆయన చూపిన మార్గంలోనే తాము ముందుకు సాగుతామని అన్నారు.ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఏఎంసి వద్దలోని కాకా వెంకటస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ కార్యాలయం లో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైనార్టీ నాయకులు మహిళా నాయకులు బీసీ సెల్,ఎస్సీ సెల్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## హబ్సిగూడ దేవీ నవరాత్రి శోభాయాత్రలో పాల్గొన్న కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



**ఉప్పల్,అక్టోబర్05 (సూర్యరేఖ)** హబ్సిగూడా డివిజన్ హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ -1 కాకతీయకాలనీ సాయిబాబా ఆలయం నవరాత్రి ఉత్సవ కమిటీ 30వ సంవత్సరాల వేడుకలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొని శోభాయాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సాయిబాబా ఆలయం నవరాత్రి ఉత్సవ కమిటీ గత 30 సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ ప్రధానకార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్రనాయక్(ధర్మా), హబ్సిగూడ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న,ఉత్సవ కమిటీ సభ్యులు శివరాజ్, ధర్మరాజు,సాయి విశాల్,కిరణ్ స్వామి,తదితరులు పాల్గొన్నారు,

## హిమాయత్ నగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై వరుసగా ఆరు కార్లుఢీ..2కి.మీ.ట్రాఫిక్ జామ్.!

ఈ ప్రమాదంలో ఇద్దరికి సల్పగాయాలు..




**రాజేంద్రనగర్,అక్టోబర్05(సూర్యరేఖ)** హిమాయత్ నగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై వరుసగా ఆరు కార్లు ఢీకొన్నాయి.ముందు వెళ్తున్న కారు అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనకున్న కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. శంషాబాద్ నుంచి గచ్చిబౌలి వైపు వెళ్తున్న మార్గంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో సేఫ్టీ బెలూన్స్ తెరుచుకోవడంతో కార్లలోని ప్రయాణికులు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు.ఈ ప్రమాదంలో ఇద్దరికీ సల్ప గాయాలయ్యాయి.ఈ ఘటనతో ఔటర్ రింగ్ రోడ్డుపై రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.ఓఆర్ఆర్ పెట్రోలింగ్ సిబ్బంది ట్రాఫిక్ ను నియంత్రించారు. ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నామని,కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

## లిటిల్ స్టార్ స్టూడియోను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,అక్టోబర్ 05(సూర్యరేఖ)** సప్తగిరి హిల్స్ బోడుప్పల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ స్టార్ బేబి స్టూడియోని ముఖ్య అతిథిగా హాజరై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ...నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చిలుకనగర్ మాజీ అధ్యక్షుడు పల్లె నర్సింగ్ రావు, ఈరెల్లి రవీందర్ రెడ్డి,జెల్లీ మోహన్,పిట్టల నరేష్, తిరుమలలేశ్,రాజు నిర్వహకులు సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్



**బెల్లంపల్లి,అక్టోబర్05(సూర్యరేఖ)** బెల్లంపల్లి మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి,బెల్లంపల్లికి భగీరథ నీటిని వెంటనే విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టి.మణిరామ్ సింగ్ డిమాండ్ చేసింది.గోదావరి ప్రాణహిత వంటి పెద్ద నదులు ఉన్నా,బెల్లంపల్లిలో తాగునీటి కొరత తీవ్రంగా ఉందని ఐక్యవేదిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులతో పనులు చేయించుకొని,అవుట్‌సోర్సింగ్ కార్మికులే కాబట్టి ఏమీ చేయలేరని ప్రభుత్వం భావించడం విచారకరమని తెలిపారు.దాదాపు ఆరు నుండి ఏడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో మిషన్ భగీరథ కార్మికులు సమ్మె చేస్తున్నారని దీంతో అడా ప్రాజెక్టు ద్వారా బెల్లంపల్లి పట్టణానికి వస్తున్న నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని వారు పేర్కొన్నారు.కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి పెండింగ్ వేతనాలు చెల్లించి, కార్మికులను విధుల్లోకి పునరుద్ధరించడంతో పాటు నీటి సరఫరాను వెంటనే ప్రారంభించాలని కార్మిక సంఘాల జేఏసీ ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను డిమాండ్ చేసింది.

## మారథాన్ రన్నర్ చాలమలశెట్టి నాగభూషణంరావుని అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,అక్టోబర్ 05(సూర్యరేఖ)** 74ఏళ్ల వయసులో అమెరికాలోని బోస్టన్ లో జరగనున్న 130వ అంతర్జాతీయ బోస్టన్ మారథాన్ రేసుకు అర్హత సాధించిన మల్లాపూర్ వాస్తవ్యుడు చాలమలశెట్టి నాగభూషణంరావుని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు.ఈ సందర్భం గా నాగభూషణంని శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...74 ఏళ్ల వయసులో కూడా అర్హత సాధించడం ధ్వారా యువతకు స్ఫూర్తినిచ్చారని వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అంతర్జాతీయ వేదికల పైన భారతదేశం తరపున మరిన్ని మారథాన్ రేసు పోటీల్లో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ మహేందర్ రెడ్డి,చిగుళ్ల శ్రీనివాస్,తండా వాసుగౌడ్ కుంటి కృష్ణ ధర్మారెడ్డి అల్లాడి కృష్ణ యాదవ్ యాకుబ్ రెడ్డి,ఉస్మాన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిర్యానీ తిని ఒకే కుటుంబానికి చెందిన 9మందికి అస్వస్థత..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్ 05(సూర్యరేఖ)** బిర్యానీ తిన్న ఒకే కుటుంబానికి చెందినవారు అస్వస్థతకు గురైన ఘటన టోలిచౌకిలో చోటుచేసుకుంది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..టోలిచౌకిలోని ఆల్ వాదీ హోటల్లో బిర్యానీ తిన్న తొమ్మిది మందికి ఫుడ్ పాయిజన్ అయిందని,హోటల్లో బిర్యానీ తిన్న 9 మందికి కడుపునొప్పి,వాంతులు,విరోచనాలు అయ్యాయయన్నారు.దీంతో కుటుంబ సభ్యులు వారిని వెంటనే కోరంటి ఫీవర్ ఆసుపత్రిలో చేర్పించడంతో డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్ల పట్ల జాగ్రత్త పడాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.ఈ ఘటనపై బాధితులు టోలిచౌకి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## నిజాంపేటలో రోజురోజుకూ పెరిగిపోతున్న కుక్కలు బెడతా




**నిజాంపేట,అక్టోబర్05(సూర్యరేఖ)** మండల కేం ద్రంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరిగిపో తున్నాయి.రోడ్లపై స్వేచ్ఛగా తిరుగుతున్న కుక్కల కారణంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా పట్టించుకునే వారు లేరని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంపులుగా తిరుగుతున్న కుక్కలతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు.చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధి కారులు చొరవ చూపి ఈ కుక్కల నుండి విముక్తి కల్పించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## మైలార్ దేవ్‌పల్లిలో ఉద్రిక్తత..హైటెన్షన్ స్తంభం ఎక్కిన యువకుడు




**రాజేంద్రనగర్,అక్టోబర్05(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత నెలకొంది.పోలీస్ స్టేషన్ సమీపంలోని హైటెన్షన్ స్తంభాన్ని ఓ యువకుడు ఎక్కి హంగామా సృష్టించాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు.ఆ వ్యక్తిని విద్యుత్ స్తంభం నుంచి కిందకు దింపేందుకు పోలీసులు ముప్పు తిప్పలు పడ్డారు.. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.వివరాల ప్రకారం... లక్ష్మీగూడ వాంబేకాలనీలో నివాసముండే వేణుగోపాల్ (30) మద్యానికి బానిసఅయ్యాడు.మద్యం మత్తులో భార్యతో తరచూ గొడవ పడుతున్నారు. ఈమధ్య వేణుగోపాల్ తన స్నేహితుడికి రూ.1500 అప్పుగా ఇచ్చాడు. అప్పు తీసుకున్న వ్యక్తి తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడు.దీంతో అప్పు తీసుకున్న వ్యక్తి నుంచి డబ్బులు వసూలు చేయాలని భార్య, భర్తపై ఒత్తిడి తెచ్చింది.దీంతో వేణుగోపాల్ స్నేహితుడిపై ఫిర్యాదు చేసేందుకు ఆదివారం మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ కు మద్యం మత్తులో వచ్చాడు.కొద్దిసేపు కూర్చోవాలని వేణుగోపాల్‌కు పోలీసులు సూచించారు. తన ఫిర్యాదును పట్టించుకోవడం లేదంటూ ఆరోపిస్తూ పోలీస్ స్టేషన్ ముందు ఉన్న 11కెవి విద్యుత్ స్తంభంపైకి ఎక్కి వేణు హంగామా సృష్టించాడు.స్తంభం పైనుంచి కిందకి దూకి చస్తానంటూ బెదిరించాడు. పోలీసులు విద్యుత్ సరఫరా ఆపేసి యువకుడికి నచ్చచెప్పి కిందకు దింపారు.దీంతో పోలీసులు,స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# నిజాంపేటలో ఆర్.ఎస్.ఎస్ పథసంచాలన్







**నిజాంపేట,అక్టోబర్05(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్)వారి ఆధ్వర్యంలో గ్రామంలో ప్రధాన వీధుల గుండా సేవకులు కవాత్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆముద వెంకటేశం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వయంసేవకులకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎస్ ఎస్ వెళ్లాలని ప్రతి ఒక్కరూ ఆర్ఎస్ఎస్ గురించి తెలుసుకోవాలని సూచించారు. హిందూ సమాజం జాగృతం కావాలని దేశభక్తిని దైవ భక్తిని కలిగి ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వక్త:మాననీయ డా.ఇప్ప భానుచందర్ కొన్యాల సోమరాజు,కొమ్మాట నరేందర్,శెనిగేపల్లి తిరుపతి ఆర్ఎస్ఎస్ సంఘ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గడ్డం వెంకటస్వామి 96వ జయంతి వేడుకలు..





**రామకృష్ణాపూర్,అక్టోబర్05(సూర్యరేఖ)** గడ్డం వెంకటస్వామి 96వ జయంతి సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో రామకృష్ణాపూర్ పట్టణంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం పిసిసి సభ్యులు పిన్నింటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. దివంగత నేత కాకా చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకును కట్ చేసి వేడుకలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.అదేవిధంగా స్థానిక రామాలయం చౌరస్తా వద్ద మహంకాళి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివేక్ యువసేన ఆధ్వర్యంలో డప్పు కళాకారులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.నిరుపేద మహిళలకు నిత్యవసర సరుకులు సుమారు 50 మందికి పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశం కోసం,పేదల కోసం, కార్మికుల కోసం జీవితాంతం పోరాడిన ఆయన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం అని అన్నారు. సింగరేణి కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందాలని,నిరుపేదలకు కాక వెంకట స్వామి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మహిళ కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

## లంగర్ హౌస్ ప్రశాంత్ నగర్,లో అంగరంగ వైభవంగా దుర్గాభవాని మాతా శోభయాత్ర



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్ 5(సూర్యరేఖ)** లంగర్ హౌస్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో దేవి నవరాత్రులను పురస్కరించుకొని జెఎస్ఆర్ యూత్ ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో ప్రతిష్టించిన దుర్గామాతకు అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గత తొమ్మిది రోజులపాటు అనునిత్యం ప్రతిరోజు అమ్మవారు వివిధ రూపాలలో ప్రజలకు దర్శనమిస్తూ ప్రజలచేత ఎంతో ఉత్సాహ బరీతంగా పూజలు అందుకొని నిమజ్జనం చేసేందుకు బయలుదేరు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించేలా చూడాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు.అంతేకాకుండా అమ్మవారి శోభయాత్ర ముందు పలు రకాల నృత్యాలు కోలాటాలు జానపద గీతాలు పాడుతూ చిందులేశారు.ఈ ఆట పాటలను చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వీక్షించారు.ఈ సందర్భంగా జెఎస్ఆర్ యూత్ సభ్యులు జె.నితీష్ రెడ్డి మాట్లాడుతూ...అమ్మవారి శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. నిమజ్జనానికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలను పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ యూత్ సభ్యులు శేషు,క్రాంతి భరత్ చరణ్ హరీష్ ఏడుకొండలు ఉదయ్ తదితరులు భక్తులకు సేవలందించారు.

## అమ్మవారి నిమజ్జనంలో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,అక్టోబర్ 05(సూర్యరేఖ)**విజయదశమి పండుగను పురస్కరించుకుని అమ్మవారు (దుర్గ మాత) తొమ్మిది రోజుల ఉత్సవాల అనంతరం దుర్గమాత నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో భక్తులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.శ్రీ దేవీశరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో జరిగిన అమ్మవారి నిమజ్జన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక మేళా తాళాలతో ఆటపాటలతో భక్తి పారవశంతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ... దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు అమ్మవారి ఆశీస్సులతో ఎలాంటి ఆటంకాలు జరగకుండా శుభప్రదంగా ముగిశాయని,నిర్వహించిన నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భగవద్గీత పఠనంతోనే మానసిక ప్రశాంతత కలుగుతోంది

బండారి రాధిక



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్05(సూర్యరేఖ)** భారతదేశంలో కోట్లాది మంది భారతీయ ప్రజల పవిత్ర గ్రంథం భగవద్గీత చదవడం నేర్పడం, ఆచరించడం ద్వారా ప్రతి మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్ బండారి రాధిక అన్నారు.ఈ సందర్భంగా బండారి రాధిక మాట్లాడుతూ... ఎప్పుడైతే మనిషి ప్రశాంతంగా ఆలోచించడం మొదలు పెడతాడో అప్పుడు సమాజంలో ఏ సమస్యలు తలెత్తబోవని.. తద్వారా అది మానవాళి వికాసానికి దోహదం చేస్తుందన్నారు.నేటితరం పిల్లలు భగవద్గీతను పఠించడం,మంచిని ప్రేమించడం,పెద్దలను గౌరవించడం గురించి నేర్పాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైననే ఉందని బండారి రాధిక గుర్తుచేశారు.మనిషి తన జీవితాన్ని పరిపూర్ణం చేసుకోవాలంటే విశ్వాసం ఒక్కటే ఆయుధమన్నారు. అందుకే ప్రతిఒక్కరు మంచిని పెంచుతూ దేవుడిపై విశ్వాసంతో జీవించడం నేర్చుకోవాలన్నారు.హిందు మానవాళికి భగవద్గీత ఇచ్చిన సందేశాన్ని ప్రతిఒక్కరు మరో పదిమందికి చేరవేయాలని సూచించారు.తమ పక్కనే ఉండే పొరుగువారి ఆకలిని తీర్చమని గొప్ప మానవతభావాన్ని చాటిచెప్పేదే హిందుత్వ మన్నారు. హిందుత్వంను భగవద్గీత పఠనంను తమ పక్కనే ఉండే పొరుగువారితో పాటు ఇతరులు చూసి నేర్చుకునే విధంగా హిందువులలో ఆచరణ ఉండాలని హితవు పలికారు.

## ప్రతి సంవత్సరం అనవయితీగా తుల్జాపురంకు పాదయాత్రగా భక్తులు..



**అందోల్,అక్టోబర్05(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామం నుండి ప్రతి యేటా అనవయితీగా వెళుతున్న తుల్జాపురంకు పాదయాత్రను కొనసాగించారు. దసరా పండగ మరుసటి రోజు ఉదయం 5 గంటలకు మొదలు కొని పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్ర మాకు మకుటుంబానికి ఎంతో సంతోషం ఇస్తుందని భవానిమత భక్తుడు బోయిని శేఖర్ నల్లంపల్లి తెలిపారు.

## జంటజలాశయాలకు పోటెత్తిన వరద.. అప్రమత్తమైన అధికారులు

**ఉస్మాన్‌సాగర్‌లో 6,హిమాయత్‌సాగర్‌లో 2 గేట్లు ఎత్తి నీటి విడుదల..**

**మూసీకి పోటెత్తిన వరద..**



**రాజేంద్రనగర్,అక్టోబర్05(సూర్యరేఖ)** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు జంట జలాశయాలైన ఉస్మాన్‌సాగర్,హిమాయత్ సాగర్లకు వరద పోటెత్తతున్నది.ఇప్పటికే రెండు జలాశయాలు నిండుకుండల్లా ఉండటంతో ప్రాజెక్టులో చేరుతున్న నీటిని వచ్చినవి వచ్చినట్లుగానే బయటకు వదులుతున్నారు.దీంతో జలమండలి అధికారులు ఉస్మాన్‌సాగర్ ఆరు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం చెరువులోకి 2 వేల క్యూసెక్కుల వరద వస్తుండగా,2652 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1790 అడుగులకు గాను 1789 అడుగుల వద్ద నీరు ఉన్నది. నీటి నిల్వ సామర్థ్యం 3.90 టీఎంసీలు.ప్రస్తుతం 3.71 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.మరోవైపు హిమాయత్‌సాగర్‌కు కూడా వరద కొనసాగుతుండటంతో అధికారులు రెండు గేట్లను 3 అడుగుల మేర ఎత్తివేశారు. చెరువులోకి 900 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా,1981 క్యూసెక్కుల నీరు బయటకు వెళ్తున్నది.హిమాయత్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం1763.50 అడుగులు. ప్రస్తుతం1762.75 అడుగులు.గరిష్ట నీటినిల్వ సామర్థ్యం 2.970 టీఎంసీలు కాగా,ఇప్పుడు 7.744 టీఎంసీలు ఉన్నాయి.జంట జలాశాయల నుంచి నీటిని విడుదల చేయడంతో మూసీ పరీవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## ఘనంగా కాక వెంకటస్వామి జయంతి వేడుకలు





**మందమర్రి,అక్టోబర్05(సూర్యరేఖ)** దివంగత మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి (కాక)96వ జయంతి వేడుకలను మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం పట్టణంలోని బి1ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివంగత నేత కాకా చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకును కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించిన గొప్ప నేతగా సింగరేణి కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి కాక వెంకటస్వామి అని అన్నారు. ఎంపీగా కేంద్రమంత్రిగా రాష్ట్ర ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించి పేదల అభ్యున్నతి కోసం కృషి చేశారని,బడుగు బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపిన వ్యక్తి కాక వెంకట స్వామి అని అన్నారు.కాక సేవలతో సింగరేణి కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందాలని, నిరుపేదలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.అనంతరం పలు సేవాకార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఆయన అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనరల్ స్థానంలో లంబాడీలకు కేది గుర్తింపు..

**ధన్వాడ మండల ఐక్యవేదిక ఆధ్వర్యంలో లంబాడీల సమావేశం..**



**నారాయణపేట,అక్టోబర్05(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,ధన్వాడ మండలంలోని అన్నిగిరిజన గ్రామపంచాయతీలకు సంబంధించిన తండాల నాయకులు ఆదివారం పార్టీల కతీతంగా ధన్వాడ మండల కేంద్రంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దలు, యువకులు విద్యావంతులు ఉద్యోగులు పాల్గొని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా వచ్చే జనరల్ ఎన్నికల స్థానంలో ఉన్న జడ్పిటిసి ఎంపీపీ, బంజారా లంబాడి బిడ్డలకు అవకాశం ఇవ్వాలని ముక్తకంఠంతో డిమాండ్ చేయడం జరిగింది.ఏ పార్టీ అయితే,బంజారా బిడ్డలకు జడ్పిటిసి,ఎంపిపి,టికెట్ కేటాయిస్తుందో వాళ్ల పార్టీలకు అతీతంగా గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తీర్మానం చేయడం జరిగింది. కావున ప్రస్తుతం ఉన్న రాజకీయ పార్టీలు లంబాడీలను గుర్తించాలని డిమాండ్ చేశారు. గుర్తించని యెడల ధన్వాడ మండలలోని లంబాడీల ఐక్యవేదిక తరపున మేం అందరం కలిసి, ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తామని తీర్మానించడం జరిగింది.మండలంలో మెజారిటీ జనాభా ఓటరు సంఖ్య ఉన్నా లంబాడీల ఐక్యత సత్తా ఏంటో ఈ రాజకీయ పార్టీలకు చూపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లంబాడ ఐక్యవేదిక ఆధ్వర్యంలో వివిధ గ్రామాల తాండ వాసులు సమావేశం నిర్వహించడం జరిగింది. భవిష్యత్ కార్యాచరణ 9వ తేదీన ప్రకటిస్తామని తెలియజేయడం జరిగింది.

## దొంగలని అనుమానంతో నిప్పంటించిన యువకులు..

**నిందితులను రిమాండ్ కు తరలించిన పోలీసులు.**



**రామయంపేట,అక్టోబర్05(సూర్యరేఖ)** దొంగలని అనుమానంతో నిప్పు అంటించిన యువకులు,తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించి నిందితులను రిమాండ్ కు తరలించామని రామయంపేట్ సిఐ వెంకట్ రాజాగౌడ్ తెలిపారు,వివరాలకు వెళితే...చిన్న శంకరంపేట మండలంలోని జంగరాయి గ్రామానికి చెందిన బందెల మోహన్,ఎర్రోళ మహిపాల్ ఇద్దరు కలిసి చేగుంట మండలంలోని వడియారం గ్రామంలోని ఎర్రోళ మహిపాల్ అత్తగారింటికి కలవడానికి వచ్చారు. మధ్యరాత్రి వారు తిరిగి వెళ్లే క్రమంలో బైక్ దగ్గర ఆగారు.వీళ్ళని బైకు దొంగలించడానికి వచ్చారని అనుమానంతో దొంతి రామకృష్ణ,గుండ్ల రమేష్,మరికూకల అనిల్ కొంతమంది గ్రామస్తులు కలిసి వారిని పట్టుకుని కరెంటు స్తంభానికి,కట్టేసి దేహ శుద్ధి చేసి,అదే క్రమంలో మోహన్ జేబులో ఉన్న పెట్రోల్ తీసి అతని పైననే పోసి లైటర్ తో నిప్పంటించినారు.ఈ క్రమంలో బందెల మోహన్ కు తీవ్ర గాయాలు కావడంతో విషయం తెలుసుకున్న చేగుంట పోలీసులు అదే రోజు రాత్రి మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించినారు. ప్రస్తుతం అతను చికిత్స పొందుతున్నారు.మోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ముగ్గురిని రిమాండ్ కు తరలించామని సిఐ వెంకటరాజాగౌడ్ తెలిపారు.

## రాయికోడ్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్..

**పార్టీ విడిన యూత్ నాయకుడు విట్టల్ రెడ్డి**



**అందోల్,అక్టోబర్05(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం జంగికె గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ అధ్యక్షులు విట్టల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని విడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డా కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం లేక పోవటం,గ్రూపు రాజకీయాలు ఏక పక్ష రాజకీయాలకు విసుగు చెంది బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు చాలా రకాలుగా సహాయం చేసిందని,ఆడపిల్లకు బతుకమ్మ చీరలు పంచి పెద్దన్న పాత్ర పోసించిన కెసిఆర్ ను మహిళలు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు.కాంగ్రెస్ లో హామీలు తప్ప హమాలు చేసింది ఏమి లేదని, అందుకే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటుతమ్మన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ రాజు,ఎస్,రాజు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి కొల్చారం జడ్పిటిసి రేసులో కోనాపూర్ సంతోష్ రావు








**యువకులతో కలగోలుపుగా ఉండే నాయకుడు**

**కొల్చారం,అక్టోబర్ 05 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం జడ్పిటిసి రేసులో కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ నుండి జడ్పిటిసి రేసులో ఉన్నారు.యువకులతో కలగలుపుగా ఉండే యువ నాయకుడు సంతోష్ రావు దీపావళి దసరా పండగల వస్తే విద్యార్థులకు సెలవులు వస్తే చాలు. ఆయన చేసే కార్యక్రమాలు యువకులు ఉత్సాహంగా ఉండాలని ఉద్దేశంతో కొన్ని గ్రామాలలో ఆట పోటీలు నిర్వహించేవాడు. కొల్చారం మండలంలోని రంగంపేట,కోనాపూర్ వివిధ గ్రామాలలో కబడ్డీ,కోకో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు.క్రికెట్ మ్యాచ్ లకు కిట్లు పంపిణీ చేశారు. ఏది ఏమైనాప్పటికీ మాకు క్రీడలను ప్రోత్సహిస్తున్న యువ నాయకుడు సంతోష్ రావు జెడ్పిటిసి నిలబడితే అతని గెలిపించుకునే బాధ్యత మాపై ఉందని వివిధ గ్రామాల యువకులు బహిరంగంగా చెబుతున్నారు.

# ఈ నెల 12న శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం





**సభ్యుల అభిప్రాయం అనంతరం నూతన కమిటీ ఎన్నికపై నిర్ణయం..**

**ఉప్పల్,అక్టోబర్ 05 (సూర్యరేఖ)** రామంతపూర్ శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం రెండేళ్ల పదవీకాలం ఆదివారంతో ముగిసింది. దీంతో శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డి.సంతోష్,ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ యాదవ్,ల రెండేళ్ల పదవీకాలం విజయవంతంగా పూర్తయ్యింది.ఈ సందర్భంగా వీరు తమ రాజీనామా లేఖలను శ్రీనగర్ కాలనీ సలహా కమిటీకి సమర్పించారు. ఈ సలహా కమిటీలో ఎం.ఎ. జలీల్ పాషా ఆనంద్‌రావు రాజు రాజమౌళి యాదగిరెడ్డి రామ బ్రహ్మం రాజమల్లు జంగారెడ్డి, ఉదయ్ కుమార్ పెంటయ్య, ఇలయ్య జి. రాములు, వెంకటేష్ సురేష్, సునీల్, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు. ఎన్నికల కమిటీ అధికారిగా ఎం.ఎ. జలీల్ పాషాని ఎన్నుకున్నారు.ఆయన ఆధ్వర్యంలో వచ్చే ఆదివారం అక్టోబర్ 12వ తేదీ ఆదివారం శ్రీనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో సాధారణ బాడీ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో కాలనీ ఎన్నికలు,ఎన్నికల ప్రక్రియ పై చర్చించబడుతుంది.తుది నిర్ణయాలు తీసుకోబడతాయని ఎంఎ.జలీల్ పాషా తెలిపారు.

# నమ్మి ఓటేస్తే నయవంచన చేస్తున్న రేవంత్





**ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన కాంగ్రెస్..**
**పాలన గాలికొదిలేసి ఢిల్లీకి చక్కర్లు..**
**స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురుతుంది..**
**మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు..**
**హరీష్ రావ్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన పాపన్నపేట కాంగ్రెస్,బీజేపీ లీడర్లు..**

**రామాయంపేట,అక్టోబర్04(సూర్యరేఖ)** నమ్మి ఓటేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి నయవంచన చేస్తున్నాడని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు.కాంగ్రెస్ 22 నెలల పాలనలో రోడ్డు మీద పడని వర్గమే లేదని ఆరోపించారు.శనివారం హైదరాబాద్ లో పాపన్నపేట మండలంలోని కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికల్లో మెదక్ జిల్లా జడ్పీ స్థానం బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతుందని దీమా వ్యక్తం చేశారు.ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతుందన్నారు. మెదక్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఎంపీటీసీ జడ్పీటీసీ స్థానాలు కైవసం చేసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు,420 హామీలు ఇచ్చి మోసం చేసిందని, మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. విద్యార్థుల నుండి వృద్ధుల దాకా నిరుద్యోగుల నుండి ప్రభుత్వ ఉద్యోగుల వరకు అందర్నీ కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంక్షేమానికి,అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చి పరిపాలన చేస్తే రేవంత్ రెడ్డి చెత్త విధానాలు, అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టాడని ఆరోపించారు.పాలన గాలికి వదిలి ఢిల్లీకి చక్కర్లు కొట్టడం తప్ప ఏడాదిన్నరగా చేసిన ఒక్క మంచి పని లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రామపంచాయతీలు అస్తవ్యస్తంగా మారాయన్నారు. అత్యధిక కేంద్ర ప్రభుత్వ అవార్డులు సాధించిన తెలంగాణ గ్రామపంచాయతీలు నేడు నిధులు లేక విలవిల బోతున్నాయని వాపోయారు. పల్లె ప్రగతి,పట్టణ ప్రగతిని అటకెక్కించారు. పారిశుద్ధ్యం పడకేసింది. విషజ్వరాలు ప్రబలుతున్నాయి.అయినా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సోది లేదని విమర్శించారు. కనీసం కేసీఆర్ ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే దిక్కులేదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి బుద్ధి చెప్పబోతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఎన్నికల కోసం కష్టపడి పని చేసి మరింత మంచి ఫలితాలు వచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మాదేవేందర్ రెడ్డి జిల్లా నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు సోములు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఏడుపాయల దేవస్థానం చైర్మన్ లు బాలగౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచులు సంజీవరెడ్డి,శ్రీనాథ్ రావు శ్రీనివాస్ మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాకా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు






**ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి,అక్టోబర్ 05(సూర్యరేఖ)**మాజీ మంత్రి కాకా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ...తన తండ్రి గడ్డం వెంకటస్వామి నిజమైన దేశభక్తుడు,ఇందిరా గాంధీకి జైల్లో వేసిన సమయం చాలా బాధాకరమని, కష్టకాలంలో ఉన్నప్పుడు ఆమెకు అన్నదండలుగా నిలిచారని గుర్తుచేశారు. ఆయన కార్మికుల పట్ల చూపిన మమకారం సేవా భావం ఎప్పటికీ మరిచిపోలేనిదని ఎమ్మెల్యే వినోద్ అన్నారు. కార్మికులకు పెన్షన్ దొరకేలా చేసిన నిబంధనల రూపకర్త కూడా ఆయనే.. ఆయన జీవితమంతా కార్మికుల సంక్షేమం కోసమే అంకితం అయ్యింది"అని చెప్పారు.తన తండ్రి ఆకాంక్ష ప్రతి కుటుంబంలో అమ్మాయిలు ఉన్నత స్థానాలకు చేరాలని,ప్రతి గృహంలో విద్య వెలుగులు విరజిమ్మాలని అని ఆయన అభిలషించే వారని వినోద్ అన్నారు.వినోద్ మాట్లాడుతూ... "ప్రతి అభివృద్ధి పనిలోనూ, ప్రతి ప్రజా కార్యక్రమంలోనూ నా తండ్రి చేసిన త్యాగాలు, సేవలు నాకు ప్రేరణగా ఉన్నాయి. ఆయన చూపిన మార్గంలోనే నేను ప్రజా సేవలో ముందుకు సాగుతాను" అని తెలిపారు.జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు కార్మిక సంఘ ప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మరు





**వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు ఆ రెండు పార్టీలను చిత్తుగా ఓడించాలి..**
**భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకునే విధంగా ప్రతి కార్యకర్త సైనికులవలే పని చేయాలి..**
**బిజెపి పార్టీ తరపున పోటీ చేసిన ప్రతి అభ్యర్థిని గెలిపించాలి..**
**రాగి రాములు ముదిరాజ్**

**రామాయంపేట,అక్టోబర్ 05(సూర్యరేఖ)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు పూర్తిగా తిరస్కరిస్తారని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు ముదిరాజ్ తెలిపారు. రామాయంపేట పట్టణంలోని శ్రీకర ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన మండల బీజేపీ నాయకులు కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా రాగి రాములు మాట్లాడుతూ... దేశంలో నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి చేర్చే బాధ్యత మనది.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మోసపూరిత పాలనను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ రెండు పార్టీల అభ్యర్థులను చిత్తుగా ఓడించి బీజేపీని విజయపథంలో నడిపించాలి" అని అన్నారు. మండల పరిధిలోని ఒక జెడ్పిటిసి,ఐదు ఎంపీటీసీ స్థానాలను బీజేపీ ఖాతాలోకి తెచ్చేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని తమ పేరుతో చూపించుకోవడం సిగ్గుచేటు విషయమని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వం అందిస్తున్న నిధులను తెలంగాణ ప్రభుత్వం తమ సొంత పథకాలుగా ప్రకటించడం ప్రజలను మోసం చేయడమే అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాలనలో అభివృద్ధి అనే మాటను మరచిపోయిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండు సంవత్సరాలుగా ప్రజల్ని మాయమాటలు చెప్పి స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తోందని మండిపడ్డారు.ప్రజలను దోచుకోవడమే ఈ రెండు పార్టీల అసలు ధ్యేయం.బీజేపీ మాత్రమే నిజమైన అభివృద్ధి దిశగా పనిచేస్తుంది"అని రాగి రాములు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మండల బీజేపీ అధ్యక్షుడు గొల్లపల్లి నవీన్ గౌడ్,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు జంగంపల్లి శంకర్ గౌడ్,దామర చెరువు మాజీ సర్పంచి భర్త కుస్తీ శంకర్ దయానందరెడ్డి,చిన్నమైన శ్రీనివాస్, లక్ష్మాపూర్ సంగన్న,దామోదర్ రావు, మానెగండ్ల వెంకటేశం నమాజ్ రాజేంద్రప్రసాద్, పోలీస్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని 16 గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరాలి భారత్ జయహో!" అని రాగి రాములు ముదిరాజ్ పిలుపునిచ్చారు.


# ఆర్థిక సాయం అందించిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్

**మందమర్రి,అక్టోబర్05(సూర్యరేఖ)**గతంలో తమతో పాటు ఫోటో గ్రాఫర్ గా సభ్యులుగా ఉండి మృతి చెందిన సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వారి పిల్లల చదువుల నిమిత్తం పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు.పట్టణంలోని ఇండియన్ గ్యాస్ గోదాం పక్కన గల ఫోటో భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గతంలో వివిధ అనారోగ్య కారణాలతో మృతిచెందిన సభ్యుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కుటుంబ భరోసా మిగులు నిధుల నుండి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున నలుగురి పిల్లలకు మొత్తంగా ఇరవై వేల రూపాయల చెక్ లను బాధిత కుటుంబాలకు అందజేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పసుల వెంకట స్వామి మాట్లాడుతూ... తమ సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఆర్థిక సాయం అందించడంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్



ముందుంటుందని తెలిపారు. ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు అనారోగ్యంతో బాధపడే వారికి,మృతి చెందిన సభ్యుల కుటుంబాల సంక్షేమానికి ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, మాజీ ఉపాధ్యక్షులు కామెర గణేష్,కార్యదర్శి. బాణావత్ కృష్ణ,ప్రచార కార్యదర్శి రామస్వామి, సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్,కు జన్మదిన శుభాకంక్షాలు..



**శేఖర్ రెడ్డి**

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్05 (సూర్యరేఖ)** మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తన పుట్టినరోజును అక్టోబర్ 6న జరుపుకొంటున్న సందర్భంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నాయకులు భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు కడెంగారి శేఖర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శేఖర్ రెడ్డి "సూర్యరేఖ" ప్రతినిధితో మాట్లాడుతూ..ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన శీనన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ తన పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఉదయం 9.30 గంటలకు రాంగోపాల్ పేట డివిజన్ లోని ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకుంటారని,అనంతరం ఆలయం బయట బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేస్తారని తెలిపారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని శీనన్న పుట్టినరోజు వేడుకలను జయప్రదం చేయాలని శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## మద్యం షాపులకు దరఖాస్తులు..



**మెదక్,అక్టోబర్05 (సూర్యరేఖ)** మెదక్ సిలో ప్రొపోబిషన్,ఎక్సైజ్ శాఖ ఎ4 మద్యం షాపులకు దరఖాస్తులు ఆదివారం వరకు 6 దరఖాస్తులు వచ్చాయి.మెదక్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పోతంశెట్టిపల్లి గజిట్ నెంబరు (5) షాపుకు 03దరఖాస్తులు,పాపన్నపేట గజిట్ నెంబరు (10)కి 61దరఖాస్తులు,రామాయంపేట్ స్పేషన్ పరిదిలోని మాసాయిపేట్ గజిట్ నెంబరు (42)కు 61 ధరఖాస్తులు,నార్సింగ్ గవీట్ నెంబరు (43)కు1 దరఖాస్తులు వచ్చాయని మెదక్ ఎక్సైజ్ అధికారి జి. శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఇట్టి ధరఖాస్తులు పని దినంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు తేదీ ఈనెల 18 తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందన వెల్లడించారు.

## నార్సింగిలో బీఎండబ్ల్యూ కారు బీభత్సం..
## గాల్లోకి ఎగిరి పడిన మహిళ



**నార్సింగి,అక్టోబర్05(సూర్యరేఖ)** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మైహోమ్ అవతార్ ఎదురుగా ఉన్న సిగ్నల్ వద్ద ఆదివారం సాయంత్రం ఓ బీఎండబ్ల్యూ కారు బీభత్సం సృష్టించింది.ఈ ఘటనలో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి.సిగ్నల్ వద్ద కారు,ద్విచక్రవాహనం ఆగి ఉన్న సమయంలో వెనుక నుంచి అతి వేగంగా వచ్చిన బీఎండబ్ల్యూ కారు ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైక్పై వెనుక కూర్చున్న మహిళ గాల్లోకి ఎగిరి పడ్డారు.తీవ్రంగా గాయపడిన ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు..ప్రమాదానికి కారణమైన అభిషేకన్ను అదుపులోకి తీసుకున్నారు.మద్యం మత్తులో వాహనం నడిపినట్టు గుర్తించారు.వాహనాన్ని స్వాధీనం చేసుకొని,కారులో ఉన్న వారిని విచారిస్తున్నారు.నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విండోస్ 10 వాడుతున్నారా?
## అయితే కొన్ని రోజులే గడువు

విండోస్ 10 వాడుతున్న వారికి త్వరలోనే మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ సపోర్ట్ ఆగిపోనుంది. 2025, అక్టోబర్ 14వ తేదీ నుంచి ఎలాంటి సెక్యూరిటీ అప్‌డేట్స్ విడుదల చేయమని స్పష్టం చేసింది. విండోస్ 10కు సపోర్ట్ ఆపేస్తామని దాదాపు రెండేళ్ల క్రితమే మైక్రోసాఫ్ట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ గడువు కొన్ని రోజుల్లోనే ముగియనుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం విండోస్ 10 వాడుతున్న వారు ఏం చేయాలో మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యూసఫ్ మెహ్దీ తెలిపారు. తన బ్లాగ్ పోస్టులో ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. విండోస్ 10కు మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేసినా ఎప్పటి మాదిరిగానే ఓఎస్ పని చేస్తుందని కంపెనీ తెలిపింది. అయితే, సెక్యూరిటీ అప్డేట్ మాత్రం రావని తెలిపింది. దీంతో భద్రతాపరమైన రిస్కులు, మాల్ వేర్, కంపాటబిలిటీ వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా ఆన్ లైన్‌లో బ్రౌజింగ్ చేసే వారికి హై రిస్క్ ఉంటుంది. సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ అప్డేట్స్ మాత్రం 2028 అక్టోబర్ వరకు కొనసాగుతాయని మైక్రోసాఫ్ట్ తెలిపింది.

# మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ

**నర్వ మండల మున్నూరు కాపు అధ్యక్షుడు పోతిరెడ్డి హన్మంత్ రెడ్డి**



**నారాయణపేట,అక్టోబర్05(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,నర్వమండలం,శ్రీపూర్ గ్రామంలో మున్నూరుకాపు మండల అధ్యక్షుడు పోతిరెడ్డి హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీపూర్ గ్రామ మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.నూతనంగ ఎన్నికైన మున్నూరు కాపు శ్రీపూర్ గ్రామ అధ్యక్షుడుగా సందుల సుదర్శన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీను,గౌరవ అధ్యక్షులు జి.రంగారెడ్డి,పి.చిన్న రాంరెడ్డి ఉపాధ్యక్షులు రేవులపల్లి సుధాకర్ శివారెడ్డి సహకార్యదర్శి అశోక్ రెడ్డి,జగన్,డీలర్ నర్సిరెడ్డి కోశాధికారి శివ,సహా కోశాధికారి రాజు సమన్వయకర్త రవీందర్ రెడ్డి,మీడియా సెల్ కన్వీనర్ ఆకుల గోవర్ధన్, సంజయ్ కుమార్ ఎర్పుల బింరెడ్డి,సలహాదారులు తిమ్మారెడ్డి,బాల్ రెడ్డి,కుర్మిరెడ్డి,భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు వాసు బొంబాయి కుర్మారెడ్డి, రాఘవరెడ్డి కుర్మారెడ్డి తాయిరెడ్డి,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన శ్రీపూర్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... మున్నూరు కాపు సంఘం కోసం నిరంతరం పని చేస్తు సంఘ అభివృద్ధి కోసం తొర్పడుతామని వాగ్దానం చేశారు.మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిధులుగా మండల ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి వెంకట్ రెడ్డి సభ్యులు ఎం.రాంరెడ్డి,నర్వ గ్రామ అధ్యక్షుడు పోతిరెడ్డి శరత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,మున్నూరు కాపు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నూతనకల్ గ్రామంలో విజయవంతంగా ముగిసిన టోర్నమెంట్



బెస్ట్ బ్యాటర్ అవార్డు అందుకున్న కుమ్మరి సాయి



**మేడ్చల్,అక్టోబర్05(సూర్యరేఖ)** ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని నూతనకల్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో మొత్తం ఆరు జట్లు పాల్గొనగా ఫైనల్ లో స్మాషర్స్,స్టీల్ కామెండర్స్ జట్లు తలపడగ రాము సారద్యంలో స్టీల్ కమాండర్స్ జట్టు ఫైనల్ విజేతగా గెలుపొందింది. ఫైనల్లో అద్భుతంగా బౌలింగ్ చేసి మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన నందుకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. బ్యాటింగ్ లో అద్భుతంగా రాణించిన కుమ్మరి సాయికి బెస్ట్ బ్యాటర్ అవార్డు,నవీన్ కుమార్ కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్అవార్డు,చిన్నోళ్ల అక్షయ్,లకు బెస్ట్ బౌలర్ అవార్డులు అందుకున్నారు. అనంతరం టోర్నమెంట్ నిర్వహించడానికి ముందుకు వచ్చిన స్పాన్సర్లు మంగలి శ్రీనాథ్,వడ్ల సాయికుమార్ మధుయాదవ్ లు మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడతాయని యువత నేడు మొబైల్ ఫోన్ల వాడకం వల్ల క్రీడలలో రాణించడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఎన్‌జేవైకే నూతన అధ్యక్షుడు మంగళారం శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు

**తెలిపిన పలువురు ప్రముఖులు**



**రాజేంద్రనగర్,అక్టోబర్05(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ నూతన అధ్యక్షునిగా మంగళారం శ్రీనివాస్ ఎన్నిక కావడం సంతోషంగా ఉందని దళిత రత్న అవార్డు గ్రహీత పత్యర నరసింహ అన్నారు.ఈ మేరకు ఆదివారం మంగళారం శ్రీనివాస్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నవ జ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళారం శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నవజ్యోతి యూత్ క్లబ్ నూతన అధ్యక్షునిగా మంగళారం శ్రీనివాస్ నియమితులు కావడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు జయంతి మాజీ అధ్యక్షులు పంబాల రాజు అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ గౌడుగు సంజీవ ఆవుల సుధీర్ మేఘనాథ్ నాని కార్తీక్,ప్రీతం రాజ్ నవీన్ వీర్లపల్లి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కాకా వెంకట్ స్వామి జయంతి వేడుకలు..**
**దళిత రత్న అవార్డు గ్రహీతలు పత్యర నర్సింహ్మా,గౌడుగు సంజీవ,లు**



**రాజేంద్రనగర్,అక్టోబర్ 04 (సూర్యరేఖ)** దివంగత నేత,పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల కోసం అనుక్షణం తప్పించిన మహనీయుడు కాకా వెంకట్ స్వామి అని దళిత రత్న అవార్డు గ్రహీతలు పత్యర నర్సింహ్మా,గౌడుగు సంజీవ,లు అన్నారు.ఆదివారం దివంగత కాకా వెంకట్ స్వామి జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో వెంకట్ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకా తనదైన శైలితో ప్రస్థానం సాగించారని కొనియాడారు.రాష్ట్ర నాయకుడిగా కేంద్రమంత్రి హెూదాలో పనిచేసిన వర్గాల నాయకుడు కాకా అని వ్యాఖ్యానించారు. నిరంతరం పేదల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడని కాకా అని అన్నారు.ప్రజల సంక్షేమం,అభ్యున్నతి కోసం పని చేసిన మహనీయుల స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పంబాల రాజు,మంత్రి చంద్రశేఖర్ ఎన్‌జేవైసీ ప్రెసిడెంట్ మంగళవారం శ్రీనివాస్,పత్యార రాజు,ఎస్ పెంటయ్య,పచ్చ నర్సింగ్ రావు,ముడిమాల శ్రీకాంత్ సంజు,కొత్తపల్లి సంతోష్ శ్రీకాంత్ బుద్ధ పలు దళిత సంఘాల నాయకులు కలిసి ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.

## వ్యక్తి అదృశం..కేసు నమోదు




**రామకృష్ణాపూర్,అక్టోబర్ 05(సూర్యరేఖ)** రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన ఒక వ్యక్తి అదృశ్యం అవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. పెద్దపల్లికి చెందిన ఎల్పుల కుమారస్వామి అను వ్యక్తి ఇచ్చిన దరఖాస్తు ప్రకారం.. రామకృష్ణాపూర్ లోని అబ్రహంనగర్ లో నివాసం ఉండే తన తండ్రి అయిన ఎల్పుల ఎల్లయ్య (70) ఈనెల 2వ తేదీ ఉదయం మేకలు మేపడానికి ఇంట్లో నుండి భయటకు వెళ్లిన వ్యక్తి సాయంత్రం మేకలు ఇంటికి రాగా తన తండ్రి మాత్రం ఇంటికి తిరిగి రాలేదని,ఎంత వెతికిన తన ఆచూకీ దొరకలేదని ఈ నెల 3వ తేదీన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జి.రాజశేఖర్ తెలిపారు.

## కవి సమ్మేళనం పురస్కారం అందుకున్న వేము వందనం



**రాజేంద్రనగర్,అక్టోబర్05(సూర్యరేఖ)** రవీంద్రభారతిలో జరిగిన గుర్రం జాషువా ట్రస్ట్ జాతీయ కవి సమ్మేళనం పురస్కారాల వేడుకలలో మహాకవి జాషువా అవార్డును భవానీకాలనీకి చెందిన ప్రముఖ రచయిత,నటుడు సాహిత్య కళా భూషణ్ వేము వందనం అందుకున్నారు.ఈ మేరకు అవార్డును చైర్మన్ డాక్టర్ పెద్దేటి యోహాను,పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్,డాక్టర్ బిక్కి కృష్ణ,డాక్టర్ విడి రాజగోపాల్,డాక్టర్ జెల్లి విద్యాధర్ కుసుమ ధర్మన్న,కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ కుసుమ రాధాల చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా సభలో సన్మానంతో పాటు,ప్రశంసా పత్రం,జ్ఞాపికను ఆయన అందుకున్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక..



**రాజేంద్రనగర్,అక్టోబర్05(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు పోతురాజు యాదన్ననాన్న రామచందర్ మాదిగ,ఆవునూరి బాబురావు మాదిగ,చెరుకూరి మన్యం మాదిగ,లింగని కృష్ణన్న మాదిగ,ల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కమిటీని వెంకటేశ్వర్ కాలనీ నేతాజీనగర్,శ్రీరామనగర్ దళిత నాయకుల సమక్షంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా కథలు వెంకట రమణ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా బోటుకుల కరణ్ మాదిగ,సంయుక్త కార్యదర్శిగా గజభాగా నరేష్ మాదిగ,ఉపాధ్యక్షులుగా కిన్నింటి రాజు మాదిగ లు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ వేడుకలు..



**రాజేంద్రనగర్,అక్టోబర్05(సూర్యరేఖ)**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి వెంకటేశ్వర కాలనీలో పురవీధుల గుండా పద సంచలన కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.. శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పద సంచలన( శోభాయాత్ర) కార్యక్రమం దసరా ఉత్సవాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఉప్పరపల్లి వెంకటేశ్వరకాలనీలో స్వయం సేవకుల పద సంచలనం కొనసాగింది.గోష్ ప్రణవ నాదంతో.. గోష్ దండ ప్రయోగం పట్టణంలో పలువురిని ఆకర్షించింది.

# చిన్నారిని ఆదుకోరూ..!

**దాతలు ముందుకు వస్తే మా చిన్నారిని కాపాడుకుంటాం..**
**ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్తో బాధపడుతున్న చిన్నారిని**
**కాపాడాలని వేడుకుంటున్న చిన్నారి తల్లిదండ్రులు**
**ఇప్పటికే వైద్యానికి రూ.22 లక్షల ఖర్చు**





**రాజేంద్రనగర్,అక్టోబర్05(సూర్యరేఖ)** చిన్నారి ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్తో బాధ పడుతుండడంతో తల్లిదండ్రులు తల్లడిల్లి పోతున్నారు.మధ్య తరగతి కుటుంబానికి చెందిన తాము తమ చిన్నారిని ఎలా కాపాడుకోవాలి అంటూ ఆవేదన చెందుతున్నారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్తో బాధపడుతున్న ఆ చిన్నారి వాదన చూసి ఆ తల్లిదండ్రులు భరించలేక పోతున్నారు.వారికి రెండున్నర సంవత్సరాల చిన్నారి ఆడుకునే వయస్సులో ఆస్పత్రిలో ప్రాణాంతక వ్యాధితో బాధపడుతోంది. తల్లిదండ్రులు దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నారు.చిన్నారికి ప్రాణ భిక్ష పెట్టండని వేడుకుంటున్నారు.గడిచిన నెల రోజులుగా వెంటిలెటర్పై ఆస్ప త్రిలో చికిత్స పొందుతోంది. రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ మధుబన్ కాలనీకి చెందిన దాసరి ప్రశాంత్ గౌడ్,రజిని గౌడ్ దంపతులు.వీరికి రెండున్నర సంవత్సరాల దాసరి హర్షణిగౌడ్ కూతురు.ఇటీవల తమ కూతురుకి జ్వరం రావడంతో కాటేదాన్ ప్రాంతంలోని జయదేవ్ ఆస్పత్రికి చికిత్స కోసం వెళ్లారు.మూడు రోజులు అక్కడి ట్రీట్ మెంట్ చేశాక సరైన చికిత్స అందించలేక చేతులెత్తేశారు.దీంతో తంల్లిదండ్రులు సిటీలోని బటర్ఫ్లై ఆస్పత్రికి తీసుకెళ్లారు.అక్కడ టెస్టులు చేశాక లంగ్ ఇన్ఫెక్షన్ ఉన్నదని నిర్ధారించారు. చికిత్స చేస్తుండగా రెండు సార్లు హార్ఎటాక్ వచ్చింది.కండిషన్ ఆందోళనకరంగా మారింది. అప్పటికే రూ.10 లక్షలు ఖర్చు చేశారు. వెంటిలేటర్పై ఉండడంతో ఎలాగైనా చిన్నారిని బతికించుకోవాలని బంజారాహిల్స్ లోని రెయింబో ఆస్పత్రిలోకి మార్చారు.అక్కడే రోజూ రూ.లక్ష రూపాయలు ఖర్చు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటి వరకు రూ.22 లక్షల రూపాయలు ఖర్చు అయ్యిందని తండ్రి పేర్కొన్నారు.మధ్య తరగతి కుటుంబం కావడంతో డబ్బును సమకూర్చలేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు.ఇప్పుడు మెదడులో నీరు రావడంతో చిన్నారికి ఆపరేషన్ చేసి వెంటిలేటర్పై ఉన్నది.దాతల సాయం కోసం అర్థిస్తున్నారు. సమాజంలో మంచి మనస్సు దయాగుణం మానవత్వం కలిగిన వారు తమ కుమార్తెను కాపాడాల్సిందిగా అర్థిస్తున్నారు.తమకు తోచిన సాయం అందించి వారి పాపను కాపాడాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 80742 28166లో సంప్రదించాలని కోరుతున్నారు.

## విద్యార్థుల కోసం సేంద్రీయ ఉత్పత్తులతో జటాయు బ్యూటీ కిట్ ప్రభుత్వ పథకంలో చేర్చే ప్రతిపాదన




**బెల్లంపల్లి,అక్టోబర్05(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా కొత్తగా అందించబోయే స్టూడెంట్ కిట్లో జటాయు కాస్మెటిక్స్ బ్యూటీ కిట్ను చేర్చే అంశంపై చర్చలు జరిగాయి.డిప్యూటీ సీఎం రామకృష్ణను జటాయు కాస్మెటిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ బండి లక్ష్మణ్ కలిసి విద్యార్థుల కోసం సేంద్రీయ,సహజ ఉత్పత్తులతో రూపొందించిన బ్యూటీ కిట్ను రాష్ట్ర ప్రభుత్వానికి సరఫరా చేసే ప్రతిపాదనను సమర్పించారు. జటాయు సంస్థ ప్రతినిధులు తెలిపారు.పిల్లలు రసాయన రహిత ఉత్పత్తులను వినియోగించే అలవాటు పెంపొందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని, మార్కెట్లో లభిస్తున్న నాసిరకం కాస్మెటిక్స్ వల్ల చర్మ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో స్వదేశీ సాంకేతికతతో,సహజ పదార్థాలతో నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేస్తున్నట్టు వెల్లడించారు.ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఆమోదిస్తే రాష్ట్రవ్యాప్తంగా వేలాది విద్యార్థులకు ఇది ఉపయోగకరంగా మారనుంది.విద్యార్థుల ఆరోగ్యం, భద్రత,పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా జటాయు బ్యూటీ కిట్ వినియోగం కీలకపాత్ర పోషిస్తుందని సంస్థ తెలిపింది.జటాయు కాస్మెటిక్స్ ఉత్పత్తులు మేక్ ఇన్ తెలంగాణ స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తున్నాయని సంస్థ పేర్కొంది.

## అన్నపూర్ణకు జలకళ.. అన్నదాతకు భరోసా



**ఇల్లంతకుంట(మానకొండూర్):** మెట్టప్రాంతం ఇల్లంతకుంట మండలంలో మిడ్మానేరు, అన్నపూర్ణ ప్రాజెక్టుల నిర్మాణంతో అనంతారం ప్రాజెక్టు పరిధిలోని భూములకు సాగునీరు పుష్కలంగా అందుతుంది. మిడ్మానేరు, అన్నపూర్ణ, ప్రాజెక్టులు లేని సమయంలో ఇల్లంతకుంట మండలంలో వివిధ గ్రామాల్లో సాగు, తాగునీటి కొరత ఉండేది. భూగర్భ జలాలు అట్టడుగుస్థాయిలో ఉండేవి. ఖరీఫ్, రబీలో వేసిన పంటలు చేతికొస్తాయో.. లేదోనని రైతుల్లో బెంగ ఉండేది. ఈ రెండు ప్రాజెక్టులు లేకముందు మండలంలో బీడు భూములుగా ఉండేవి. ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చిన తర్వాత నీటిలభ్యత స్థాయి పెరిగింది. అన్నపూర్ణ జలాశయం నీటి సామర్థ్యం 3.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.37 టీఎంసీల నీటి లభ్యత ఉంది. అనంతారం ప్రాజెక్టు నెల రోజులుగా మత్తడి పారుతుంది. ఈ ప్రాజెక్టు కింద 800 ఎకరాల ఆయకట్టు ఉంది. అన్నపూర్ణ జలాశయం కింద ఇల్లంతకుంట మండలంలో 15వేల ఎకరాల ఆయకట్టు ఉంది. మిడ్మానేరు, అన్నపూర్ణ జలాశయం అనంతారం ప్రాజెక్టులు నిండుకుండలా ఉండడంతో దిగువన ఉన్న వ్యవసాయ బోరు బావులలో నీటి నిలువలు సమృద్ధిగా ఉన్నాయి. రబీ సీజన్లో ఫిబ్రవరిలో అన్నపూర్ణ జలాశయం ఓవర్ఫ్లో గేట్స్ ఎత్తి అనంతారం ప్రాజెక్టు మత్తడి పడేలా చేసినట్టుంటే మండలంలోని బిక్కవాగు పరివాహక ప్రాంత భూముల్లో రెండు పంటలకు ఢోకా లేదని రైతులు అంటున్నారు. బిక్కవాగుపై నిర్మించిన అనంతారం ప్రాజెక్టు మత్తడి పడితే బిక్కవాగు పరివాహక ప్రాంతం అనంతారం, ఇల్లంతకుంట, రహీంఖాన్పేట, వంతడ్పుల, నర్సక్కపేట, గాలిపల్లి, జవారిపేట మీదుగా ప్రవహిస్తూ మానేరు వాగులో కలుస్తుంది. అన్నపూర్ణ, అనంతారం ప్రాజెక్టుల్లో నీరు సమృద్ధిగా ఉండడంతో ఖరీఫ్, రబీ రెండు పంటలకు ఢోకా లేదని మండల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మిడ్మానేరు కుడికాలువ ద్వారా నీటిని వదిలితే వల్లంపట్ల, కందికట్కూరు, వంతడ్పుల, నర్సక్కపేట, గాలిపల్లి రైతులకు లబ్ధి చేకూరుతుంది. అన్నపూర్ణ, అనంతారం, మిడ్మానేరు ప్రాజెక్టులతో ఇల్లంతకుంట మండలం సస్యశ్యామలంగా మారింది.

# వెంకటస్వామికి నివాళులు..





**వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్**

**రాజేంద్రనగర్,అక్టోబర్05(సూర్యరేఖ)**మాజీ కేంద్ర మంత్రి వెంకట స్వామి కాకా ఆదర్శనీయులని ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ అన్నారు.వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కాకా జయంతి వేడుకలలో అధికారులతో కలిసి రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ విద్యాసాగర్ పూల మాల వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ...మారు మూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు జి.వెంకటస్వామి అని అన్నారు.కేంద్ర మంత్రిగా వివిధ పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేశారని గుర్తు చేశారు. అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని డాక్టర్ విద్యాసాగర్ సూచించారు. పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారని రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించి, పేదల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని గుర్తు చేశారు. కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ అన్నారు.ఈ కార్యక్రమంలో బోధన బోధినేతర సిబ్బంది పాల్గొని నివాళు లర్పించారు.

## ఒక్కచాన్స్ ప్లీజ్!
## టికెట్ల కోసం ఆశావహుల ఆరాటం

**నేతల చుట్టూ నిత్యం ప్రదక్షిణలు**
**అభ్యర్థిత్వం ఖరారు కోసం యత్నాలు**
**జిల్లాలో వేడెక్కిన స్థానిక సమరం**
**టికెట్ల కోసం ఆశావహుల ఆరాటం**
**నేతల చుట్టూ నిత్యం ప్రదక్షిణలు**
**అభ్యర్థిత్వం ఖరారు కోసం యత్నాలు**
**జిల్లాలో వేడెక్కిన స్థానిక సమరం**

**పెద్దపల్లి:** 'ఎప్పట్నుంచో పార్టీని పట్టుకొని తిరుగుతున్న.. రాకరాక రిజర్వేషన్ సౌకర్యం కలిసొచ్చింది.. మన పార్టే అధికారంలో ఉంది.. టికెట్ ఖరారు చేస్తే నేను ప్రజాప్రతినిధిగా ఎన్నికవుత.. ప్లీజ్.. ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి అన్నా' అంటూ ఆశావాహులు కొందరు స్థానిక ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అన్నా.. ఒకేఒక్క చాన్స్ ఇవ్వండని, కచ్చితంగా గెలిచి చూపెడతామని నిత్యం నేతల ఇళ్లచుట్టూ తిరుగుతూ ప్రాధేయపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో పల్లెల్లో రాజకీయ సందడి నెలకొంది. కలిసొచ్చిన రిజర్వేషన్లతో ఆశావహులు పోటీకి సిద్ధమవుతున్నారు. తొలుత ప్రాదేశిక ఎన్నికలు జరగనుండగా.. వీటిని పార్టీ సింబల్తో నిర్వహించనున్నారు. దీంతో ప్రధాన రాజకీయ పార్టీల నుంచి టికెట్లు దక్కించుకునేందుకు ఆశావహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసేందుకు ఆశావహులు స్థానిక ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ నుంచి టికెట్లు ఆశించేవా రు మాజీ ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా రు. బీజేపీ టికెట్లు ఖరారు చేసుకునేందుకు మాజీ ఎమ్మెల్యేలతోపాటు పార్టీ సీనియర్లతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నారు.

**ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకం**

ప్రధాన పార్టీలు స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్నాయి. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ స్థానాలను అత్యధికంగా గెలుచుకోవాలని కార్యాచరణ రూపొందిస్తున్నాయి.

# పైన మెరుగు.. లోన మురుగు..

## కంపుకొడుతున్న నిర్మల్ కలెక్టరేట్ కార్యాలయం

**నిర్వహణ లేక దుర్గంద భరితంగా మరుగుదొడ్లు**
**కోతులు, పాములతో ఉద్యోగుల సహవాసం**
**అస్తవ్యస్తంగా పార్కింగ్**
**కార్యాలయ కారిడార్లలో అపరిశుభ్రత**
**సాధారణ ప్రజలకు తప్పని నీటి తిప్పలు**
**పట్టించుకోని ఉన్నతాధికారులు**

**నిర్మల్ :** నిర్మల్ జిల్లా సమీకృత కార్యాలయ భవన సముదాయం కంపు కొడుతున్నది. బీఆర్ఎస్ హయాంలో కోట్లాది రూపాయలు వెచ్చించి జీ ప్లస్ టూ విధానంలో అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా నిర్మించిన భవనాలు నిర్వహణ లేక దుర్గంధం వెదజల్లుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల కొరతతో నిర్వహణ సక్రమంగా చేయించలేక పోతున్నది. దీంతో కార్యాలయ ఉద్యోగులతోపాటు వివిధ పనుల నిమిత్తం వచ్చే సాధారణ ప్రజలు అవస్థలు పడుతున్నారు. నిర్మల్ కలెక్టరేట్ సముదాయంలో దాదాపు 57 శాఖల కార్యాలయాలు ఉండగా.. దాదాపు 1,000 మందికి పైగా ఉద్యోగులు పని చేస్తున్నారు. మొత్తానికి కలెక్టరేట్ సముదాయ భవనం రెండేళ్లలోనే 'పైన మెరుగు.. లోపల మురుగు' అన్న చందంగా మారిందని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కలెక్టరేట్లో సమస్యలను పరిశీలిస్తే..

జిల్లా కేంద్రానికి కలెక్టరేట్ దూరంగా ఉండడంతో ఉద్యోగులు మధ్యాహ్న భోజన సమయంలో ఇంటికి వెళ్లరు. లంచ్బాక్స్ తెచ్చుకొని ఇక్కడే భోజనం చేస్తుంటారు. దీంతో ఉద్యోగులు, సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇక్కడే ఉంటారు. ప్రతి అంతస్తులో సాధారణ ప్రజలు, ఉద్యోగులకు వేర్వేరుగా టాయిలెట్ బ్లాకులు నిర్మించారు. భవనం నిర్మించిన నాటి నుంచి టాయిలెట్లను సక్రమంగా శుభ్రం చేయించక పోవడంతో దుర్గంధం వెదజల్లుతున్నది. గ్రౌండ్ ఫ్లోర్లో గల టాయిలెట్లలో కోతులతోపాటు పాములు, అన్ని ఫ్లోర్స్లో కోతులు తిష్ట వేస్తున్నాయి. నూతనంగా నిర్మించిన కలెక్టరేట్లో ఇలాంటి దుస్తితి ఉండడానికి ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే కారణమన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కార్యాలయాలతోపాటు కారిడార్లు, మెట్లను శానిటేషన్ సిబ్బంది క్లీనింగ్ చేయకపోవడంతో అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. కనీసం బూజు దులిపే దుస్థితి లేదని ఉద్యోగులు మండిపడుతున్నారు. కార్యాలయ నిర్వహణకు శానిటేషన్ వ్యవస్థ లేకపోవడంతో రోజువారి చెల్లింపులతో తొమ్మిది మందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించినట్లు సమాచారం. వాస్తవానికి 30 మందికి పైగా సిబ్బంది అవసరమని అధికారులు చెబుతున్నారు. నిధుల లేమితో కేవలం తొమ్మిది మందితో పని కానిచ్చేస్తున్నామని ఓ అధికారి తెలిపారు. మొదటి, రెండవ అంతస్తుల్లోని టాయిలెట్ల నుండి అవుట్లైన్ శానిటరీ పైపుల నుండి నీరు లీకవుతుండటంతో కింది అంతస్తుల్లోని పీఓపీ షీట్లు తడిసి దుర్గందం వ్యాపిస్తున్నది. కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కనీసం తాగునీటి సదుపాయాన్ని కూడా కల్పించకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కలెక్టరేట్ ప్రాంగణంలోని రెండో అంతస్తులో కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. మెట్ల ద్వారా పైఅంతస్తులకు వెళ్లే ఉద్యోగులపై కోతుల దాడులు చేసిన ఘటనలు ఉన్నాయి. మూడు నెలలుగా కార్యాలయ లిఫ్టులు పనిచేయకపోవడంతో ఉద్యోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా వివిధ పనుల కోసం కార్యాలయాలకు వచ్చే దివ్యాంగులు మెట్ల మార్గం ద్వారా మొదటి, రెండో అంతస్తుకు చేరుకోవడానికి అవస్థలు పడుతున్నారు. ఉద్యోగులు మోకాళ్ల నొప్పుల కారణంగా పైఅంతస్తుకు వెళ్తేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. కలెక్టరేట్లో రోజూ కార్యాలయానికి వచ్చే వందలాది వా హనాలు నిలిపేందుకు కనీసం షెడ్లు ఏర్పాటు చేయలేదు. దీంతో ఎండకు ఎండి, వానకు తడిసి తమ వాహనాలు చె డిపోతున్నాయని ఉద్యోగులు వాపోతున్నారు. కార్ల కోసం ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేయాలని ఉద్యోగులు డిమాం డ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**సమస్యలు ఉన్న మాట వాస్తవమే..**

కలెక్టరేట్ సముదాయంలో పారిశుధ్య నిర్వహణకు సిబ్బంది కొరత ఉంది. వాస్తవానికి 30 మంది సిబ్బందికి తొమ్మిది మంది ఉన్నారు. శానిటేషన్ కాంట్రాక్టు వ్యవస్థ లేకపోవడం వల్ల కొంత ఇబ్బందిగా ఉంది. రెండు మూడు నెలలుగా కార్యాలయంలోని లిఫ్టులు పనిచేయని మాట వాస్తవమే. లిఫ్టులకు యేటా మేయింటెనెన్స్ కోసం రూ.3 లక్షలకు పైగా చెల్లించాలి. నిధుల కొరత కారణంగా చేయించలేకపోతున్నాం. సందర్శకుల కోసం తాగునీరు అందుబాటులో ఉండేలా చూస్తాం.

# బిజినెస్

## ఈ దీపావళికి బంగారం కొనడం మరింత కష్టం!



దీపావళి సమీపిస్తున్న కొద్దీ, బంగారం, వెండి ధరలు చారిత్రాత్మక గరిష్టాలకు చేరుకుంటున్నాయి. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, పండుగ డిమాండ్, సెంట్రల్ బ్యాంక్ విధానాల వల్ల పసిడి ధరలు మరింత పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో బంగారం ధరలు ఇప్పటికే 10 గ్రాములకు రూ .1,18,000 దాటగా, వెండి కిలోకు రూ .1,44,000 దాటింది. దీపావళి రోజు అంటే అక్టోబర్ 21 నాటికి బంగారం రూ .1.22 లక్షలు, వెండి రూ .1.50 లక్షలకు చేరుకుంటాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**ఆజ్యం పోస్తున్న ప్రపంచ పోకడలు**

అంతర్జాతీయంగా, బంగారం ఔన్స్ కు 3950%-% 4000 డాలర్లకు చేరుకుంటుందని, అలాగే వెండి ఔన్స్ కు 49%-% 50 డాలర్లకు పెరుగుతుందని అంచనా. ఈ ధరల వేగానికి విశ్లేషకులు చెబుతున్న కారణాలు.. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ డోవిష్ (తక్కువ వడ్డీ రేట్లు, వృద్ధికి ప్రాధాన్యం) వైఖరి, బలహీనపడుతున్న అమెరికన్ డాలర్, బలమైన ఈటీఎఫ్ ఇన్‌ఫ్లోలు, భారతదేశ పండుగ, వివాహ సీజన్ల నుండి బలమైన డిమాండ్.

**వెండికి పారిశ్రామిక డిమాండ్**

సౌరశక్తి, ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ టెక్నాలజీస్ వంటి రంగాల నుండి పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్ కూడా వెండి ర్యాలీకి మద్దతు ఇస్తోంది. సరఫరా పరిమితులు, రూపాయి విలువ తరుగుదల మరింత ఊపందుకుంటోంది.

## విండోస్ 10 వాడుతున్నారా?
## అయితే కొన్ని రోజులే గడువు

విండోస్ 10 వాడుతున్న వారికి త్వరలోనే మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ సపోర్ట్ ఆగిపోనుంది. 2025, అక్టోబర్ 14వ తేదీ నుంచి ఎలాంటి సెక్యూరిటీ అప్‌డేట్స్ విడుదల చేయమని స్పష్టం చేసింది. విండోస్ 10కు సపోర్ట్ ఆపేస్తామని దాదాపు రెండేళ్ల క్రితమే మైక్రోసాఫ్ట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ గడువు కొన్ని రోజుల్లోనే ముగియనుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం విండోస్ 10 వాడుతున్న వారు ఏం చేయాలో మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యూసఫ్ మెహ్ది తెలిపారు. తన బ్లాగ్ పోస్టులో ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. విండోస్ 10కు మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేసినా ఎప్పటి మాదిరిగానే ఓఎస్ పని చేస్తుందని కంపెనీ తెలిపింది. అయితే, సెక్యూరిటీ అప్డేట్ మాత్రం రావని తెలిపింది. దీంతో భద్రతాపరమైన రిస్కులు, మాల్ వేర్, కంప్యాటబిలిటీ వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా ఆన్ లైన్‌లో బ్రౌజింగ్ చేసే వారికి హై రిస్క్ ఉంటుంది. సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ అప్డేట్స్ మాత్రం 2028 అక్టోబర్ వరకు కొనసాగుతాయని మైక్రోసాఫ్ట్ తెలిపింది. ఇది ప్రాథమిక స్థాయిలో భద్రతను మాత్రమే అందిస్తామని కంపెనీ తెలిపింది. అలాగే ఆపరేటింగ్ సిస్టమ్ సెక్యూరిటీ అప్డేట్స్ తో పోలిస్తే యాంటీ వైరస్‌లు ఇచ్చే భద్రత అంతంత మాత్రంగానే ఉంటుందని పేర్కొంది. ఒక వేళ పూర్తి స్థాయిలో భద్రత కావాలనుకునే వారు ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్డేట్స్ ప్రోగ్రామ్‌ను ఎంపిక చేసుకోవచ్చని మైక్రోసాఫ్ట్ తెలిపింది. దీనికి కొంత చెల్లించాల్సి ఉంటుంది. 2025, అక్టోబర్ 15వ తేదీ నుంచి డివైజ్ సెట్టింగ్స్‌లో సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్ అందుబాటులోకి ఉంటుందని పేర్కొంది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10ని లక్షలాది మంది వాడుతున్నారు. వారంతా విండోస్ 11కు అప్‌గ్రేడ్ అయ్యేలా చూడాలని మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. అందుకే విండోస్ 11కు అప్‌గ్రేడ్ అవ్వకపోతే సెక్యూరిటీ అప్‌డేట్స్ ఆగిపోతాయి. ఏదైనా కారణంతో విండోస్ 10 కొనసాగించాల్సి వస్తే డబ్బులుపెట్టి ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్డేట్ ప్రోగ్రామ్ కింద ప్రత్యేక సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇందులో కేవలం సెక్యూరిటీ అప్డేట్స్ మాత్రమే వస్తాయి. కొత్త ఫీచర్లు, డిజైన్ మార్పిడి రిక్వెస్టులు, నాన్ సెక్యూరిటీ రిక్వెస్టులు ఉండవు. విండోస్ 10 వినియోగిస్తున్న వారు 11కు మారిపోవడం మంచిదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

# వాట్సాప్ యూజర్లకు గుడ్‌న్యూస్.. త్వరలో అందుబాటులోకి డయలర్ హబ్ ఫీచర్..!

ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది మెటా కంపెనీ యాప్‌ను ఉపయోగిస్తున్నారు. వాట్సాప్‌కు 3.5 బిలియన్లకుపైగా యూజర్లు ఉన్నారు. మెసేజింగ్, ఫొటోలు, వీడియోలు, వాయిస్ కాల్స్, వీడియో కాల్స్, మనీ ట్రాన్స్‌ఫర్ ఫీచర్లు ఉన్నాయి. అదే సమయంలో ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫీచర్స్‌ను తీసుకువస్తూ యూజర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నది. తాజాగా మరో ఫీచర్‌ను తీసుకురాబోతున్నది. ఈ డయలర్ హబ్ ఫీచర్ సాయంతో కాంటాక్ట్ నంబర్ సేవ్ చేసుకునే వీలు కల్పిస్తున్నది. అలాగే ప్రత్యేకంగా చాట్ విండోను సైతం ఓపెన్ చేయాల్సి అవసరం ఉండదు. చాలామంది తమ పనులపై ఎవరికైనా వాట్సాప్ కాల్ చేయాలనుకున్నప్పుడు ప్రస్తుతం నంబర్ సేవ్ చేసుకొని మాట్లాడుతుంటారు. కొత్త వ్యక్తులకు ఎక్కువ ఫోన్లు చేయాల్సిన వచ్చిన సమయంలో ప్రతిసారీ కాంటాక్ట్ నంబర్‌ను సేవ్ చేయాల్సిన ఇబ్బంది ఉంది. అదే సమయంలో మొబైల్ కాంటాక్ట్ లిస్ట్ భారీగా పెరుగుతుంది. వాట్సాప్ తీసుకువస్తున్న కొత్త అప్‌డేట్‌తో మీరు ఇకపై ఎవరికైనా కాల్ చేయడానికి




చాట్‌ను ఓపెన్ చేయాల్సిన అవసరం గానీ.. నంబర్‌ను సేవ్ చేయాల్సిన పని ఉండదు. ఆండ్రాయిడ్, ఐవోఎస్ యూజర్ల కోసం కొత్త కాల్ హబ్ అన్ని కాలింగ్ ఫీచర్స్‌ను ఒకే చోటుకు తీసుకువస్తున్నది వాట్సాప్. యూజర్లు ఇకపై వేర్వేరు స్క్రీన్‌లకు నావిగేట్ చేయకుండా కాల్స్‌ను చేయొచ్చు. కాల్ షెడ్యూల్ పెట్టొచ్చు. డయలర్‌ను ఉపయోగించవచ్చు. కొత్త కాల్స్ ట్యాబ్ ఇప్పుడు ఏకీకృత ఇంటర్‌ఫేస్‌ను కలిగి ఉంది. ఇక్కడి నుంచే యూజర్లు నేరుగా కాల్ చేసుకోవచ్చు. కాల్స్‌ను కాల్‌ను షెడ్యూల్ చేయడంతో పాటు డయలర్ నుంచి నంబర్‌కి డయల్ చేయొచ్చు. ఈ మార్పు కాలింగ్‌ను వేగంగా, సులభతరంగా ఉండనున్నది. యూజర్లు మొదట కాల్స్ బటన్‌పై క్లిక్ చేయాల్సి. ఆ తర్వాత కుడివైపున పైన పస్ల్ గుర్తు కనిపిస్తుంది. ఇందులో న్యూ కాల్ లింక్, కాల్ ఏ నంబర్, న్యూ కాంటాక్ట్, షెడ్యూల్ కాల్స్ ఆప్షన్ కనిపిస్తాయి. ఇందులో ఇందులో కాల్ ఏ నంబర్‌పై క్లిక్ చేస్తే డయలర్ ఓపెన్ అవుతుంది. ఏ నంబర్‌కు అయితే ఫోన్ చేయాలనుకున్నారో ఆ నంబర్ నెంబర్‌ను ఎంటర్ చేసి కాల్ చేయవచ్చు. కాల్‌ను సైతం షెడ్యూల్ చేసుకునే వీలుంటుంది. కొత్త షెడ్యూలింగ్ ఫీచర్ ముందుగానే కాల్‌లను ప్లాన్ చేసుకోవడానికి, చాట్ ద్వారా వివరాలను పంచుకోవడానికి అనుమతి ఉంటుంది. ఇక బిజినెస్ అకౌంట్స్ ఇప్పుడు వెరిఫికేషన్ బ్యాడ్జ్ అందుకుంటాయి. ఖాతా నిజమైనదా? కాదా? అని యూజర్లు సులభంగా గుర్తించేందుకు వీలుంటుంది. ఈ ఫీచర్ మోసాల బారినపడకుండా కాపాడుతుంది. కొత్త కాల్ హబ్ ఫీచర్ కాలింగ్‌ను సులభతరం చేస్తుంది.

# చిన్న బిజినెస్.. పెద్ద మ్యాజిక్!

నేటి రోజుల్లో చిన్న చిన్న వ్యాపార యజమానులందరూ సులభంగా, వేగంగా, సురక్షితంగా పని చేయాలనుకుంటే, ఒక్కసారి ఈ స్మార్ట్ టూల్స్ ప్రయత్నించాల్సిందే!

**పేపర్ ప్లస్ డిజిటల్ మ్యాజిక్**

ఒకప్పుడు నోట్స్ రాస్తే కేవలం కాగితాలకే పరిమితం అయ్యేది. ఒక్క కాగితం మిస్ అయినా, రాసిన మాట, గీసిన డ్రాయింగ్ అంతా మాయం అవుతుంది. ఇప్పుడు 'హయిన్ డిజిటల్ నోట్‌బుక్'తో ఆ భయం పూర్తిగా తొలగింది. ఇది కేవలం ఒక నోట్‌బుక్ కాదు, పేపర్ ప్లస్ డిజిటల్ టాబ్లెట్. ఇందులో రాసిన ప్రతి అక్షరం, గీసిన ప్రతి లైన్ వెంటనే మీ డివైస్‌లో స్టోర్ అవుతుంది. ఆడియో రికార్డ్ ఫీచర్‌తో, మీ వాయిస్ కూడా నోట్స్‌తో కలిసి రికార్డ్ అవుతుంది. ఒక్క క్లిక్‌తో షేర్ చేసుకోవచ్చు కూడా. పేజీలను మిళితం చేయడం, విడగొట్టడం చాలా సులభం. ముఖ్యమైన విషయాలను హైలైట్ చేయడానికి సులభమైన టూల్స్ కూడా ఉన్నాయి. ధర రూ. 7,105 ల ప్యాక్‌లో ఒక హయిన్ నోట్, ఏ ఐ నోట్ ప్యాడ్, యూఎస్బీ కేబుల్, మాగ్నెటిక్ పెన్ స్లీవ్, రీఫిల్స్, ప్లాస్టిక్ పెన్ నిబ్స్, మార్గదర్శక పుస్తకంతో వస్తుంది.

**ఒక్క కార్డు చాలు!**


ఒకప్పుడు పాత పేపర్ విజిటింగ్ కార్డ్ అంటే స్టేటస్ సింబల్. 'ఇదిగో నా కార్డ్' అంటూ ఇచ్చేసి స్టయిల్ కొట్టేవాళ్లు. కానీ, నిజం చెప్పాలంటే ఆ కార్డుల ఫ్యూచర్ బాగుండేది కాదు. రోజుల తరబడి జేబులో ముడిగి, కాఫీ కప్పుల కింద నలిగి, చివరికి ఏ డస్ట్‌బిన్‌లోనో ఎండ్ అయ్యేది. అలాంటప్పుడు



వాటికోసం అనవసరంగా ఖర్చు ఎందుకు చేయటం. కేవలం, ఒక్క టాప్‌తోనే మీ పేరు, నంబర్, వెబ్‌సైట్, సోషల్ మీడియా అన్నీ ఎదుటివారి మొబైల్‌లో ఐట్ అయ్యి మాయ చేస్తుంది ఈ 'టాప్‌మో స్మార్ట్ బిజినెస్ కార్డ్'. ఇందులో చిన్న లోగో, క్యూ ఆర్ కోడ్, లైఫ్‌టైమ్ వాలిడిటీ అన్నీ రెడీ! యాప్ డౌన్‌లోడ్ అనే తలనొప్పి లేదు, 'కార్డులు అయిపోయాయి' అనే టెన్షన్ లేదు. ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవచ్చు కూడా. ధర కేవలం రూ. 599 మాత్రమే! స్మాల్ బిజినెస్ ఓనర్స్‌కు కస్టమర్ డేటా, ఫైనాన్స్ రికార్డులు, ప్రాజెక్ట్ ఫైల్స్ అన్నీ రక్షించుకోవాలంటే పెద్ద సర్వర్ అవసరమా? లేనే లేదు! బిజినెస్ డీటెయిల్స్ అన్నీ ఒకే చోట, సురక్షితంగా ఉంచాలంటే 'అప్రికార్న్ ఏజిస్ ప్యాడ్‌లాక్' బెస్ట్ ఆప్షన్. 480 జీబీ స్టోరేజ్, 256%-%బిట్ ఎన్‌క్రిప్షన్, రగెడ్ బాడీ, టూ స్టెప్ వెరిఫికేషన్‌తో ఏ ఫైల్ అయినా సేఫ్‌గా స్టోర్ చేస్తుంది. ఇది కేవలం స్టోరేజ్ సర్వర్ మాత్రమే కాదు, చిన్న బిజినెస్‌కి నమ్మకమైన డేటా గార్డు. ఆఫీస్‌లోనైనా, ఇంట్లోనైనా, ట్రావెల్‌లోనైనా సులభంగా ఉపయోగించవచ్చు. చిన్న, పోర్టబుల్ బాడీతో జేబులోనైనా పెట్టుకుని క్యారీ చేయవచ్చు. ఏకకాలంలో డేటా యాక్సెస్, బ్యాకప్, షేర్ అన్నీ సులభం. ధర రూ. 49,325.

# భారత్ నా మాతృభూమి, దేవాలయం లాంటిది
## పాకిస్తాన్ మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు

భారత మూలాలున్న పాకిస్తాన్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఇటీవలికాలంలో తరుచూ పాకిస్తాన్ క్రికెట్ బోర్డును ఎండగడుతూ, భారత్‌పై ప్రేమను వ్యక్తపరుస్తున్న డానిష్.. తాజాగా మరోసారి అలాంటి వ్యాఖ్యలే చేశాడు. భారత్‌పై అతి ప్రేమను ఒలకబోస్తున్నాడని ?కొందరు పాకిస్తానీలు కామెంట్లు చేస్తున్న నేపథ్యంలో డానిష్ ఇలా స్పందించాడు. ఇటీవలికాలంలో కొందరు పాకిస్తానీలు నన్ను ప్రశ్నిస్తున్నారు. భారత మూలాలున్న క్రికెటర్‌గా ఎదిగేందుకు పాకిస్తాన్ ఇన్ని అవకాశాలు ఇస్తే.. భారత్‌కు సానుకూలంగా ఎందుకు మాట్లాడతావని నిలదీస్తున్నారు. భారత పౌరసత్వం కోసం ప్రయత్నిస్తున్నాని కామెంట్లు చేస్తున్నారు. నాపై సోషల్‌మీడియా వేదికగా జరుగుతున్న ఈ మాటల దాడిపై స్పందించాల్సిన సమయం వచ్చింది. ముందుగా పాకిస్తాన్ ప్రజలకు నేను కృతజ్ఞుడిని. వారి నుంచి నాకు ఎంతో ప్రేమ లభించింది. అయితే కొందరు మాత్రం నా పట్ల చాలా వ్యతిరేక భావంతో వ్యవహరించారు. ముఖ్యంగా



పాకిస్తాన్ క్రికెట్ బోర్డు. పీసీబీలోని కొందరు అధికారుల నుంచి నేను తీవ్ర వివక్షను ఎదుర్కొన్నాను. ఓ దశలో బలవంతంగా మతం మార్పించేందుకు కూడా ప్రయత్నాలు జరిగాయి. కొందరు నేను భారత పౌరసత్వం ఆశిస్తున్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ ప్రస్తుతానికి నాకు అలాంటి ఉద్దేశం లేదు. భవిష్యత్తులో అలాంటి అవసరం ఉన్నా, %జాగా% లాంటి చట్టాలు అందుబాటులో ఉన్నాయి. పౌరసత్వం కోసం నేను భారత్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తున్నాననడం చాలా తప్పు. భారత్ నా పూర్వీకుల భూమి. అది నాకు దేవాలయం లాంటిది. పాకిస్తాన్ నా జన్మభూమి. కానీ భారత్ నా మాతృభూమి అంటూ తన '%-%' ఖాతాలో రాసుకొచ్చాడు. కాగా, డానిష్ కనేరియా పాకిస్తాన్‌లో పుట్టి పెరిగినప్పటికీ.. అతని పూర్వీకుల మూలాలు భారత్‌లోని గుజరాత్ ప్రాంతంలో ఉన్నట్లు తెలుస్తుంది. 1980 డిసెంబర్ 16న పాకిస్తాన్‌లోని లాహోర్‌లో జన్మించిన డానిష్.. 61 టెస్టుల్లో 261 వికెట్లు, 18 వన్డేల్లో 15 వికెట్లు తీసి పాక్ తరఫున గొప్ప స్పిన్నర్‌గా పేరు తెచ్చుకున్నాడు. అయితే స్పాట్ ఫిక్సింగ్ వివాదంలో ఇరుక్కోవడంతో అతని కెరీర్ అర్ధంతరంగా ముగిసింది. దీని కారణంగా అతను జీవితకాల నిషేధం ఎదుర్కొన్నాడు. ప్రస్తుతం అతను కుటుంబంతో పాటు అమెరికాలో ఉంటున్నాడు.

# మహిళల వరల్డ్ కప్... పాక్‌తో మ్యాచ్‌లో భారత్ ఫస్ట్ బ్యాటింగ్

ఇంటర్నెట్ డెస్క్: మహిళల వన్డే ప్రపంచ కప్‌లో మరో ఆసక్తికరమైన పోరుకు వేళైంది. కొలంబో వేదికగా భారత్ - పాకిస్తాన్ మ్యాచ్ మరికాసేపట్లో జరగనుంది. పురుషుల ఆసియా కప్‌లో ఇరు జట్ల మధ్య వివాదాలు చోటు చేసుకోవడం తెలిసిందే. ఇప్పుడు మహిళా జట్ల మధ్య పోటీపైనా అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో టాస్ నెగ్గిన పాకిస్తాన్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత టీమ్‌ఇండియా బ్యాటింగ్ చేయనుంది. శ్రీలంకపై హాఫ్ సెంచరీ చేసిన అమన్ జ్యోత్‌కు బదులు రేణుకా సింగ్ ఠాకూర్ తుది జట్టులోకి వచ్చింది.

**తుది జట్లు:**

భారత్: ప్రతీకా రావల్, స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా ఘోష్ (వికెట్ కీపర్), స్నేహ్ రాణా, రేణుకా సింగ్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి

పాకిస్తాన్: మునీబా అలీ, సదాఫ్ షమ్సాస్, సిద్రా అమీన్, అలియా రియాజ్, సిద్రా నవాజ్ (వికెట్ కీపర్), ఫాతిమా సనా (కెప్టెన్), నటాలియా పర్వేజ్, దయానా బేగ్, నష్రా సంధు,



సాదియా ఇక్బాల్

**అలాంటి ప్రశ్నలకు అవకాశం లేదు**

భారత్ - పాకిస్తాన్ జట్ల మధ్య మ్యాచ్‌కు ముందు ప్రెస్ కాన్ఫరెన్స్ జరిగాయి. టీమ్‌ఇండియా తరఫున బౌలింగ్ కోచ్ అవిష్కర్ సాల్వి హాజరయ్యారు. అటకి ముందు పాక్‌కు చెందిన ఓ జర్నలిస్ట్ 'ఆసియా కప్' వివాదాలను తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. అయితే, మీడియా మేనేజర్ వెంటనే కలగజేసుకొని 'ఆ ప్రశ్నకు ఇక్కడ సమాధానం ఇవ్వడం జరగదు' అని స్పష్టం చేశారు. భారత్ - పాక్ మధ్య ఇప్పటి వరకు అంతర్జాతీయంగా 27 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. అయితే, 24-3 తేడాతో భారత్‌దే ఆధిపత్యం. ఇక వన్డేల్లో ఒక్కసారి కూడా భారత్‌పై పాక్ గెలవలేదు. ఆ మూడు మ్యాచులు కూడా టీ20ల్లోనే విజయం సాధించింది.

# స్పోర్ట్స్

## వన్డే కెప్టెన్‌గా ఎంపిక..
## శుబ్‌మన్ గిల్ 'బోల్డ్' రియాక్షన్



టీమిండియా వన్డే కెప్టెన్‌గా ఎంపిక కావడం పట్ల శుబ్‌మన్ గిల్ హర్షం వ్యక్తం చేశాడు. వన్డేల్లోనూ జట్టుకు సారథ్యం వహించడం తనకు దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నాడు. వరల్డ్‌కప్ గెలవడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా గిల్ పేర్కొన్నాడు. కాగా ఆస్ట్రేలియా పర్యటన నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి వన్డే, టీ20 జట్లను శనివారం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, అనూహ్య రీతిలో రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించిన బోర్డు.. అతడి స్థానంలో గిల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించింది. వన్డే వరల్డ్‌కప్-2027 టోర్నీని దృష్టిలో పెట్టుకుని ముందుగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు.

**ప్రపంచకప్ గెలవడమే లక్ష్యం**

ఈ నేపథ్యంలో తాను వన్డే కెప్టెన్‌గా ఎంపిక కావడం పట్ల టెస్టు సారథి శుబ్‌మన్ గిల్ స్పందించాడు. "వన్డే క్రికెట్‌లో జాతీయ జట్టును ముందుకు నడిపించడం నాకు దక్కిన గొప్ప గౌరవం. చాంపియన్ జట్టుకు సారథిగా ఎంపిక కావడం గర్వంగా ఉంది. నేను కూడా జట్టును గొప్పగా ముందుకు నడిపించాలని ఆశిస్తున్నా. వరల్డ్‌కప్ కంటే ముందు మేము 20 వరకు వన్డేలు ఆడబోతున్నాము. ప్రపంచకప్ గెలవడమే లక్ష్యంగా ముందుకు సాగుతాం. ప్రతి ఒక్క ఆటగాడు తమ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలనే కోరుకుంటాడు. నేను కూడా అంతే. సౌతాఫ్రికాలో జరిగే ఐసీసీ టోర్నీకి మేము పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతాము. వరల్డ్‌కప్ గెలుస్తాం" అని శుబ్‌మన్ గిల్ పేర్కొన్నాడు.

**రోహిత్ ఖాతాలో రెండు**

కాగా చివరగా 2011లో మహేంద్ర సింగ్ ధోని సారథ్యంలో వన్డే వరల్డ్‌కప్ గెలిచిన టీమిండియా.. 2023లో సొంతగడ్డపై రోహిత్ శర్మ కెప్టెన్సీలో రన్నరప్‌గా నిలిచింది. అయితే, ఈ ఏడాది ఐసీసీ వన్డే చాంపియన్స్ ట్రోఫీ-2025లో మాత్రం విజేతగా నిలిచింది. తద్వారా కెప్టెన్‌గా రోహిత్ శర్మ ఖాతాలో రెండు ఐసీసీ టైటిళ్లు చేరాయి. అంతకుముందు టీ20 ప్రపంచకప్-2024 టోర్నీలోనూ కెప్టెన్ హోదాలో రోహిత్ భారత్‌ను చాంపియన్‌గా నిలిపిన సంగతి తెలిసిందే.

**అనూహ్య రీతిలో**


ఆ తర్వాత అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ.. ఇటీవలే టెస్టులకు కూడా రిటైర్మెంట్ ప్రకటించాడు. వన్డేల్లో కొనసాగుతానని స్పష్టం చేసిన రోహిత్ శర్మ పది కిలోల బరువు తగ్గి ఫిట్‌నెస్‌ను మరింత మెరుగుపరచుకున్నాడు. వన్డే వరల్డ్‌కప్-2027 ఆడటమే లక్ష్యంగా తనను తాను తీర్చిదిద్దుకుంటున్న తరుణంలో అనూహ్య రీతిలో కెప్టెన్సీ కోల్పోయాడు. కాగా 2027లో సౌతాఫ్రికా- జింబాబ్వే- నమీబియా ఉమ్మడిగా వన్డే వరల్డ్‌కప్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వబోతున్నాయి.





# నాగశౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తిక్' టీజర్ వచ్చేది అప్పుడే.!

యువ హీరో నాగశౌర్య ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. గతంలో ఆయన నటించిన పలు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఎలాగైన హిట్ కొట్టాలానే కసితో ఉన్నాడు. ఈ క్రమంలోనే వరుస సినిమాలను ఓకే చేస్తున్నాడు. ఈ క్రమంలోనే కొత్త దర్శకుడు రామ్ దేశిన డైరెక్షన్‌లో నాగశౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తిక్' అనే ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నాడు. శ్రీవైష్ణవి ఫిల్మ్స్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే తాజాగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా టీజర్‌ను రేపు ఉదయం 11.57 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.

# ఓటీటీలోకి 'త్రిబాణధారి బార్బరిక్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!




నటులు సత్యరాజ్, ఉదయభాను, వశిష్ఠ ఎన్.సింహ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం త్రిబాణధారి బార్బరిక్. ఈ సినిమాకు మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించగా.. సత్యం రాజేశ్, సాంచీ రాయ్, వీటీవీ గణేశ్, క్రాంతి కిరణ్, మేఘన తదితరులు కీలక పాత్రల్లో నటించారు. విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించగా ఇన్‌ఫ్యూజన్ బ్యాండ్ సంగీతం అందించింది. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశను పరిచింది. మరోవైపు ఈ సినిమా డిజాస్టార్ అవ్వడం వలన మనస్థాపం చెందిన దర్శకుడు భావోద్వేగానికి గురవ్వడంతో పాటు తన కష్టానికి తగిన ఫలితం దక్కలేదని మీడియా ముందే చెప్పుతో కొట్టుకున్నారు. దీంతో ఈ మూవీ గురించి వైరల్ అయింది. అయితే వివాదాస్పదంగా మారిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక సన్ నెక్ట్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. శ్యామ్ కుమార్ (సత్యరాజ్), పేరుగాంచిన మానసిక వైద్య నిపుణుడు. తన కొడుకు, కోడలు మరణించడంతో, మనవరాలు సుధ (మేఘన)ని అతను ప్రేమగా, జాగ్రత్తగా పెంచుకుంటున్నాడు. ఒక రోజు సుధ స్కూల్‌కు వెళ్లిన తర్వాత అదృశ్యమవుతుంది. దీంతో ఆందోళన చెందిన శ్యామ్ వెంటనే పోలీసులను సంప్రదిస్తాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తారు. అయితే, ఆ తర్వాత ఏం జరిగింది? సుధ అదృశ్యానికి గల కారణం ఏమిటి? ఈ ఊరిలోని రహస్యమైన వ్యక్తి రామ్ (వశిష్ఠ ఎన్. సింహా) లేదా కుఖ్యాత లేడీ డాన్ వాకిలి పద్మ (ఉదయభాను)కు ఈ ఘటనతో ఏదైనా సంబంధం ఉందా? వీరిద్దరూ డబ్బు కోసం చేస్తున్న రహస్య, అక్రమ వ్యవహారాలు ఏమిటి? సుధ మిస్సింగ్ కేసులో దాగిన నిజాలు ఏమిటి? శ్యామ్ తన మానసిక నైపుణ్యాన్ని ఉపయోగించి ఈ కేసును ఛేదించగలిగాడా? లేక ఆ రహస్యం అలాగే మిగిలిపోయిందా? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# తమిళ నటుడు సూరి, సుహాస్ సినిమా షూటింగ్‌లో ప్రమాదం.. సముద్రంలో పడవ బోల్తా..

ప్రముఖ తమిళ నటుడు సూరి మరియు తెలుగు నటుడు సుహాస్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'మండాడి' సినిమా షూటింగ్‌లో పెద్ద ప్రమాదం జరిగింది. తమిళనాడులోని రామనాథపురం జిల్లా, తొండి సముద్రతీర ప్రాంతంలో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్న సమయంలో సాంకేతిక నిపుణులు ప్రయాణిస్తున్న పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పడవలో ఉన్న ఇద్దరు వ్యక్తులు నీట మునిగిపోయారు. అలాగే, సుమారు కోటి రూపాయల విలువైన కెమెరాలు, ఇతర సాంకేతిక సామాగ్రి పూర్తిగా ధ్వంసమై, నీటిలో మునిగిపోయాయి. దీంతో యూనిట్ సభ్యులు వెంటనే అప్రమత్తమై నీట మునిగిన ఇద్దరిని కాపాడటంతో ప్రాణనష్టం తప్పింది. నటులు సూరి, సుహాస్ ఈ సమయంలో పడవలో లేకపోవడం వల్ల సురక్షితంగా ఉన్నారు. జాతీయ అవార్డు గ్రహీత వెట్రిమారన్ నిర్మాతగా, మాతిమారన్ పుగళేంధి దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ సినిమా ద్విభాషా చిత్రంగా (తమిళం, తెలుగు) తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో సూరి హీరోగా నటిస్తుండగా.. సుహాస్ విలన్‌గా నటిస్తున్నాడు.

# డ్యూడ్ 'సింగారి చిన్నదాని' గురించి విన్నావా?




తమిళ డబ్బింగ్ చిత్రాల ద్వారా ప్రదీప్ రంగనాథన్ టాలీవుడ్‌కు దగ్గరయ్యాడు. ఈ క్రమంలోనే లవ్‌టుడే, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ చిత్రాలతో మెప్పించాడు. అయితే, ఆయన తాజాగా డ్యూడ్ అనే కొత్త సినిమాతో వస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ నుంచి మరో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ మూవీని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. దర్శకుడు కీర్తీశ్వరన్ తెరకెక్కిస్తున్నారు. ప్రేమలు సినిమాతో గుర్తింపు పొందిన మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుంది. సంగీతం సాయి అభ్యంకర్ అందిస్తున్నారు. దీపావళి సందర్భంగా అక్టోబర్ 17న ఈ చిత్రం విడుదల కానుంది.



# జాక్వెలిన్ ఫెర్నాండేజ్ అందం చూడతరమా..? ఫ్యాషన్ వీక్‌లో మెరుపులు

గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ ఇండియావైడ్‌గా సూపర్ క్రేజ్ సంపాదించుకున్న భామల్లో ఒకరు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఎప్పటికప్పుడు కొత్త కొత్త లుక్స్‌లో కనిపిస్తూ సోషల్ మీడియాను షేక్ చేస్తుంటుంది. లండన్ ఫ్యాషన్ వీక్ అనామిక ఖన్నా షోలో హొయలు పోతూ కెమెరాకు ఫోజులిచ్చిన జాక్వెలిన్ ఫెర్నాండేజ్ తాజాగా మరో ఈవెంట్‌లో తళుక్కున మెరిసింది. ఈసారి పారిస్ ప్యాషన్ వీక్ 2025లో బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో సందడి చేసింది. జాక్వెలిన్ ఫెర్నాండేజ్ వేలాడుతున్న హియర్ రింగ్స్‌తో చేతిలో హ్యాండ్ పర్స్ పట్టుకొని లైటింగ్స్ మధ్య హొయలు పోతూ కెమెరాలకు ఫోజులిచ్చింది. బ్లాక్ డ్రెస్‌లో నక్షత్రంలా మెరిసిపోతూ కుర్రకారు మతులు పోగొడుతోంది. కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్ సినిమాలతో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న జాక్వెలిన్ త్వరలో తెలుగులో ఓ సినిమా చేసేందుకు రెడీ అవుతుందంటూ సోషల్ మీడియాలో ఓ వార్త హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ భామ టాలీవుడ్ డైరెక్టర్‌తో ఫీ మేల్ సెంట్రిక్ సబ్జెక్టుతో ఓ సినిమా చేసేందుకు రెడీ అయిందని తెలుస్తుండగా.. దీనిపై రానున్న రోజుల్లో ఏమైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,